PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 40 | విజయవాడ, మంగళవారం 10 సెప్టెంబర్ 2024 | 6 + 8 పేజీలు : 5.50

Vol No | Vijayawada, Tuesday 10 September 2024 | Rs

ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఎండగట్టండి

- గాజాలో దాడులను ఆపండి
- దేశాలకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చీఫ్ విజ్ఞప్తి

6

6

29పతకాలతో 18వ స్థానంలో భారత్

- ముగిసిన పారా ఒలింపిక్స్

విజయవాడ కబేళా సెంటర్‌లో వరద బాధితులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అందరినీ ఆదుకుంటాం

ముంపు ప్రాంతాల పర్యటనలో సిఎం చంద్రబాబు హామీ

ప్రజాశక్తి - భవానీపురం (విజయవాడ) :

బుడమేరు విపత్తుతో చాలామంది నిరాశ్రయుల య్యారని, నష్టపోయిన వారందరినీ ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యాధరపురం, కుమ్మరిపాలెం జంక్షన్, సితార సర్కిల్, 43వ డివిజన్ ఊర్మిళానగర్లలో సోమవారం ఆయన పర్యటించారు. ఊర్మిళానగర్‌లోని బ్రహ్మం గారి గుడి వద్ద వరద బాధితులను పరామర్శించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. వరద చాలావరకూ తగ్గుముఖం పట్టిందన్నారు. ఈ విపత్తు చాలా ఘోరమైందని, బాధితులు చాలా ఇబ్బందులు పడ్డారని, అందరినీ ఆదుకునే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. నష్టపరిహారంపై అధికారులు ఎన్యుమరేషన్ ప్రారంభించారని, వారిచ్చిన వివరాల ఆధారంగా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. బాధితులకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్, పాలు, ఆహార పదార్థాలు, మంచినీటి బాటిళ్లు, బిస్కెట్లు వంటివి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పూర్తిగా వరద నీరు పోయేవరకూ తాను ఎక్కడికీ వెళ్లేది లేదన్నారు. ఇళ్లలో పాడైపోయిన గృహోపకరణాలైన ఫ్రిజ్, వాషింగ్‌మిషన్ తదితర వాటికి బీమా వర్తించే విధంగా చర్యలు చేపట్టామ న్నారు. పాడైపోయిన ఆటోల మరమ్మతులకు సహాయం అందిస్తామన్నారు. అనంతరం అక్కడి నుంచి కబేళా మీదుగా జక్కంపూడి వెళ్లి బాధితులను పరామర్శించారు.

అభయ కేసు విచారణ జరుపుతున్న డివై చంద్రచూడ్ ధర్మాసనం

దర్యాప్తు పురోగతిపై 17లోగా నివేదిక

- అభయ కేసులో సిబిఐకి సుప్రీం ఆదేశం

5

ఏజెన్సీలో వర్ష బీభత్సం

- ఉగ్రరూపం దాల్చిన వాగులు
- వందలాది గ్రామాలకు రాకపోకలు బంద్
- కొండచరియలు విరిగిపడి ఒకరు మృతి
- మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలోకి వరద నీరు

మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం యూనిట్లలోకి చేరిన వర్షపు నీరు

ప్రజాశక్తి- యంత్రాంగం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివారం భారీ వర్షం కురిసింది. దీంతో, ఏజెన్సీ అంతటా వాగులు, వంకలు ఉగ్రరూపం దాల్చాయి. పలుచోట్ల కాజ్‌వేలు కొట్టుకుపోయాయి. వందలాది గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఒడిశా సరిహద్దు ప్రాంతాలు చివురుటాకులా వణికిపోయాయి. మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో, విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి జికె.వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలోని ఇళ్లపై కొండచరియలు విరిగిపడడంతో గిరిజన మహిళ కొర్ర కుమారి (35) మృతి చెందారు. ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. ఈ గ్రామంలో 30 ఇళ్లలో 120 మంది వరకూ జీవిస్తున్నారు. కొండచరియలు విరిగిపడడంతో గ్రామంలోనీ ఇళ్లన్నీ దెబ్బతిన్నట్టు సమాచారం. విద్యుత్ సరఫరా, సెల్ సిగ్నల్స్ నిల్చిపోవడంతో బాహ్య ప్రపంచానికి విషయం ఆలస్యంగా తెలిసింది. మృతురాలి కుటుంబానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించారు. ఈ ఘటన పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాల నుంచి కిందకు నీరు విడుదల చేయడంతో చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం 38 అడుగులు నమోదైంది. ప్రమాదకర స్థితికి చేరువగా ఉంది. డొంకరాయి డ్యామ్ నుంచి ఆదివారం రాత్రి 11 గేట్లను ఎత్తి లక్షా పది వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో లోతట్టు ప్రాంతాలైన సూరన్నగొంది, మధుకూరు తదితర గ్రామాలు ముంపునకు గురయ్యాయి. భారీ వర్షాలకు చింతూరు మండలంలోని సోకిలేరు వాగు మళ్లీ ప్రమాదకర స్థాయికి పెరిగింది. కుమ్మూరు వాగు, కొయగూరు వాగు, చంద్రవంక తదితర వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మారేడుమిల్లి, సీలేరు, కాకినాడ, రాజమండ్రి, విశాఖ తదితర ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులను రద్దు చేశారు. డొంకరాయి, సీలేరు ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో శబరి పరివాహక ప్రాంతాలైన విఆర్.పురం మండలం చింతరేగుపల్లి, కన్నాయిగూడెం, అడవి వెంకన్నగూడెం, సోపల్లి గ్రామాల చుట్టూ వరద చేరింది. అన్నవరం–ఉమ్మడివరం మధ్య లోలెవెల్ బ్రిడ్జి పైనుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో సుమారు 40 గ్రామాలకు నాలుగు గంటలపాటు రాకపోకలు స్తంభించాయి. పోలవరం ముంపు మండలాల్లో గోదావరి ప్రవాహం స్వల్పంగా పెరిగింది. జికె.వీధి మండలంలో 16 పంచాయతీల్లో పంట పొలాలు నీట మునిగాయి. హుకుంపేట మండలం చీడుపుట్టు, దిగుమొదపుట్టులలో కల్వర్టుల పై నుంచి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. డుంబ్రిగుడ మండలం గుంటసీమ, రంగిలిసింగి తదితర గ్రామాల్లో పొలాలు నీట మునిగాయి. ముంచంగిపుట్టులోని జోలాపుట్, డుడుమ జలపాతాలు ప్రమాదకరంగా మారాయి. ఉరకగెడ్డ నీరు ఎక్కువగా రావడంతో అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం మామిడిపాలెం గ్రామ గిరిజనులు జల దిగ్బంధంలో చిక్కుకుపోయారు. గొలుగొండ మండలం బొడ్డేరు, దారగెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

మాచ్‌ఖండ్‌లో నిల్చిన విద్యుదుత్పత్తి

ఎపి–ఒడిశా సంయుక్త నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలోకి వరదనీరు చేరింది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న నాలుగు యూనిట్లలోనూ విద్యుదుత్పత్తిని నిలిపి వేశారు. డి–వాటరింగ్ పంపుల ద్వారా నీటిని బయ టకు పంపేందుకు ప్రయత్నిస్తున్నారు. విద్యుత్ కేంద్రం టర్బైన్‌లోకి నీరు వెళ్లడంతో యూనిట్లు పాడయ్యే అవకాశముందని, ఇదే జరిగితే కోట్లాది రూపాయల నష్టం వాటిల్లనుందని అధికారులు చెప్తున్నారు.

తాటిపూడి రిజర్వాయర్ దిగువ ప్రాంతంలో అలెర్ట్

వేగావతి నది ఉధృతికి విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని పారాది కాజ్‌వే కొట్టుకు పోయింది. బొబ్బిలి మున్సిపాలిటీలోని పూల్ బాగ్ రోడ్డు చెరువును తలపిస్తోంది. బలిజిపేట రోడ్డులో యుద్ధ స్తంభం వద్ద రోడ్డుపై భారీ వృక్షం కూలిపోయింది. వేపాడ మండలం సోంపురం జంక్షన్ రైల్వే అండర్ బ్రిడ్జి దిగువ నుంచి వెళ్లే మార్గం వర్షపు నీటితో ఉండడంతో మండల కేంద్రానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నల్లబెల్లి గ్రామంలోని అనంత చెరువుకు ఆదివారం అర్ధరాత్రి గండి పడింది. తాటిపూడి రిజర్వాయర్‌ను ఎస్‌పి వకుల్ జిందాల్ పరిశీలించారు. దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ మడ్డువలస ప్రాజెక్టును పరిశీలించారు.

కవిటిలో 95.4 మిల్లీమీటర్ల వర్షపాతం

శ్రీకాకుళం జిల్లాలో గత 24 గంటల్లో 10.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కవిటిలో 95.4 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మహేంద్రతనయ ఉధృతంగా ప్రవహిస్తోంది. కాజ్‌వే పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో పాతపట్నం మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

నవంబరులో ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంపై

జిఎస్‌టి తగ్గింపు?

- మంత్రుల బృందానికి నివేదన
- జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆరోగ్యం, జీవిత బీమా ప్రీమియంలపై పన్ను రేటును 18 శాతం నుండి తగ్గించాలనే అంశంపై చర్చ కొలిక్కి రాకపోవడంతో దీనిని మంత్రుల బృందానికి (జిఒఎం) నివేదించారు. బహుశా నవంబరులో దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సోమవారం నాడిక్కడ జరిగిన 54వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం నవంబరులో జరగనుంది. ఈలోగా మంత్రుల బృందం దీనిని పరిశీలించి ఒక నివేదిక ఇస్తుందని, దాని ఆధారంగా నిర్ణయం తీసుకుంటా మని జిఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం నిర్మలా సీతారామన్ విలేకరులకు తెలిపారు. ఈ బీమా ప్రీమియంలపై జిఎస్‌టి తగ్గించే అంశంపై విస్తృత ఏకాభిప్రాయం ఉందన్నారు. గత పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపక్షాలు దీనిపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశాయి. కేంద్ర, రాష్ట్ర అధికారులతో కూడిన ఫిట్‌మెంట్ కమిటీ కౌన్సిల్ సమావేశం కూడా ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని తగ్గించాలని డిమాండ్ చేసింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టి కేంద్రం, రాష్ట్రాలు రూ.8,262.94 కోట్లు వసూలు చేయగా, ఆరోగ్య రీ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై రూ.1,484.36 కోట్ల మేర జిఎస్‌టి వసూలు చేశాయి. కేదార్‌నాథ్ యాత్రలో వినియోగించే హెలికాప్టర్ సేవలపై జిఎస్‌టి 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. రైల్వే ఎయిర్ కండిషనర్లపై 28 శాతం పన్ను విధించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టం ప్రకారం స్థాపించ బడిన విశ్వవిద్యాలయాల్లో పరిశోధనల కోసం ఇచ్చే నిధులను జిఎస్‌టి పరిధి నుండి మినహాయించాలని డిమాండ్ రావడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందన్నారు. ఎంపిక చేసిన స్నాక్స్‌పై జిఎస్‌టి 18 శాతం నుండి 12 శాతానికి తగ్గించారు. కేన్సర్ ఔషధాలపై జిఎస్‌టి రేటును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. నాప్‌కిన్స్‌పై 18 శాతం నుండి 12 శాతానికి తగ్గించారు. కార్ సీట్లపై జిఎస్‌టి రేట్లను 18 శాతం నుంచి 28 శాతానికి పెంచినట్లు కేంద్ర రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా తెలిపారు.కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రులు జిఎస్‌టి పరిహారం సెస్‌ను సమీక్షించాలని పట్టుబట్టారు. 'ఆరోగ్య బీమాపై జిఎస్‌టిని పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య వ్యతిరేకించారు.

రీసెర్చ్ గ్రాంట్లు పొందే విద్యా సంస్థలను జిఎస్‌టి పరిధిలోకి తేకూడదని ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలు కోరుతున్నాయని ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి చెప్పారు. ఉక్కుపై జిఎస్‌టి 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా డిమాండ్ చేశారు.

'ఉక్కు' పరిరక్షణకు చర్యలు

కేంద్ర మంత్రికి సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ స్టీలుప్లాంటు పరిరక్షణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామికి లేఖ రాశారు. ఈ లేఖను సిపిఎం రాష్ట్ర కమిటీ సోమవారం మీడియాకు విడుదల చేసింది. జులై 11వ తేదీన కేంద్రమంత్రి స్టీలు ప్లాంటు సందర్శించిన విషయాన్ని గుర్తుచేసిన బ్రిట్టాస్ ఆ నేపథ్యంలో ప్లాంటుకు సంబంధించి అనేక విషయాలను మంత్రి దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

సెయిల్‌లో విలీనం చేయాలి

జాతీయ ఉక్కు విధానం 2017లో పేర్కొన్న విధంగా 2030 నాటికి ఏడాదికి 300 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవాలంటే విశాఖ స్టీల్‌తో పాటు, అన్ని ఉత్పత్తి సంస్థలను సెయిల్‌లో విలీనం చేయాలని కోరారు. దీనివల్ల ఉత్పత్తిని పెంచుకోచ్చని సూచించారు.

పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలి

విశాఖ స్టీలు ప్లాంటు 120 శాతం రేటింగ్ సామర్థ్యంతో ఉత్పత్తిలో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. గతంలో లాభాలు ఆర్జించిందని పేర్కొన్నారు. తన సొంత ఆర్థిక వనరులను ఉపయోగించి 3.4 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి ఉత్పత్తిని పెంచుకుందని లేఖలో ప్రస్తావించారు. అయితే వర్కింగు క్యాపిటల్, ముడిసరుకు సరైంతగా సమకూర్చకపోవడంతో ప్రస్తుతం 50 శాతం సామర్థ్యంతోనే నడుస్తోందని పేర్కొన్నారు. ప్లాంటు పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా పునరుద్ధరిస్తే వీలైనంత తొందరగా లాభాల్లోకి వస్తుందని పేర్కొన్నారు. దీనికోసం వెంటనే వర్కింగు క్యాపిటల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అసరమైన బ్యాంకు రుణాలు తీసుకునేందుకు లెటర్ ఆఫ్ కంఫర్ట్ జారీ చేయాలని కోరారు. విశాఖ స్టీలు ప్లాంటు నిలదొక్కుకునే వరకూ పన్నులో రాయితీ ఇవ్వాలని, సెయిల్, ఎన్ఎండిసి నుండి ముడి పదార్థాలను సరఫరా చేయాలని, దీనివల్ల ప్లాంటు పూర్తిస్థాయిలో పనిచేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

క్యాప్టివ్ మైన్స్‌ను కేటాయించాలి

విశాఖప్లాంటుకు తప్ప దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు క్యాప్టివ్ మైన్స్ ఉన్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్లాంటు నిరంతరం పనిచేయడానికి, వీలైనంత ఎక్కువ మిగతా2లో

దేశంలో మరో మంకీపాక్స్ నిర్ధారణ

క్లాడ్–2 వైరస్‌గా గుర్తింపు

న్యూఢిల్లీ : దేశంలో మరో మంకీపాక్స్ కేసు నిర్ధారణ అయింది. అనుమానిత రోగిలో మంకీపాక్స్‌ను ధ్రువీకరించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. దీనిని పశ్చిమ ఆఫ్రికా క్లాడ్–2 వైరస్‌గా గుర్తించినట్లు తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ విధించిన ప్రజారోగ్య అత్యవసర పరిస్థితికి కారణమైన క్లాడ్–1 కాదని, ప్రస్తుతానికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని తెలిపింది. ఇటీవల విదేశాల నుంచి వచ్చిన ఒక యువకుడిలో మంకీపాక్స్ లక్షణాలను గుర్తించారు. దీంతో అతన్ని ఐసొలేషన్‌లో ఉంచి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రయోగశాలలో నిర్వహించిన పరీక్షలో మంకీ పాక్స్ నిర్ధారణ అయింది. జులై 2022 నుంచి ఇప్పటి వరకూ దేశంలో నమోదైన 30 మంకీ పాక్స్ కేసుల మాదిరిగానే ఈ కేసు ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

మంకీపాక్స్ కేసు వెలుగు చూసిన నేపథ్యంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర రాష్ట్రాలకు కొన్ని సూచనలను జారీ చేశారు.

ఇద్దరు అరెస్టు

ప్రకాశం బ్యారేజీ గేట్లకు పడవలు ఢీకొట్టిన ఘటనపై పోలీసు విచారణ

నిందితులు రామ్మోహన్, ఉషాద్రి

ప్రజాశక్తి- వన్‌టౌన్ (విజయవాడ)

ప్రకాశం బ్యారేజీని పడవలు ఢీకొట్టిన ఘటనలో పోలీసులు సోమవారం ఇద్దరిని అరెస్టు చేశారు. బ్యారేజీ గేట్లను ఐదు పడవలు ఢీకొనడం వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానంతో ఇరిగేషన్ శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయవాడ వన్‌టౌన్ పోలీసులు 125, 326 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఒక్కొక్కటి 40 నుంచి 50 టన్నుల బరువు ఉన్న ఐదు పడవలు అధిక వరద వస్తున్న సమయంలో ప్రకాశం బ్యారేజీకి చెందిన 67, 69, 70 గేట్లను దాటుకొని కౌంటర్ వెయిట్‌ను బలంగా ఢీకొట్టాయి. ఐదు పడవల్లో ఒక పడవ గేట్ల మధ్య నుంచి కిందికి వెళ్లిపోగా, మూడు పడవలను గుర్తించారు. మరో పడవ ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో బ్యారేజీ ప్రధాన కట్టడానికి, గేట్లకు ఎలాంటి నష్టమూ వాటిల్లకపోయినా, బ్యారేజీ కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు విజయవాడ సమీపంలోని సూరాయిపాలేనికి చెందిన రామ్మోహన్, గొల్లపూడికి చెందిన వక్కలగడ్డ ఉషాద్రిలను అరెస్టు చేశారు. ఐదు పడవల్లో మూడు పడవలు వక్కలగడ్డ ఉషాద్రి పేరుతో, మరో రెండు పడవలు సుధీర్, స్వామి పేరుతో రిజిస్టర్ అయి ఉన్నాయి. ఒక్కో బోటు విలువ రూ.40 లక్షల నుండి రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. గుంటూరు జిల్లా ఉద్దండరాయిపాలెంలో ఉన్న ఆ బోట్లను వరదలకు కొద్ది రోజుల ముందే గొల్లపూడికి తరలించినట్లు, మూడో బోట్లను ఒకే ప్లాస్టిక్ వైరుతో కట్టి ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల కాల్ డేటాతో పాటు, గూగుల్ టేకవుట్ వివరాలను సేకరిస్తున్నారు. మూడు పడవలకు వైసిపి జెండాను పోలిన రంగులు ఉన్నట్లు చెబుతున్నారు. నిందితుల కు వైసిపి నేతలతో సంబంధాలున్నాయా? అని ఆరా తీస్తున్నారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

హర్యానా ఎన్నికలకు

20 మంది అభ్యర్థులతో ఆప్ తొలి జాబితా

- పొత్తులపై వీడని సస్పెన్స్

న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ 20 మంది అభ్యర్థుల పేర్లతో తొలి జాబితాను సోమవారం విడుదల చేసింది. నామినేషన్లకు తుది గడువుకు ఇంకా రెండు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తుకు సంబంధించిన చర్చలు సోమవారం ముగిశాయి. అయినా అటువైపు నుంచి కానీ, ఇటువైపు నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. రెండు పార్టీలు విడివిడిగా తమ అభ్యర్థుల జాబితాలను విడుదల జేస్తుండడంతో పొత్తు లేనట్టేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆప్ 10 స్థానాలు డిమాండ్ చేస్తుండగా, కాంగ్రెస్ ఐదు సీట్లు మాత్రమే ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో చూపిన సామర్థ్యం ప్రాతిపదికన సీట్ల పంపిణీ జరగాలన్న అభిప్రాయంతో తాము ఉన్నామని కాంగ్రెస్ నాయకుడొకరు వ్యాఖ్యానించారు. హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న ఒకే విడతగా ఎన్నికలు జరగనున్నాయి.

మెడ్‌టెక్ జోన్‌లో ప్రయివేట్ 'వర్సిటీ'

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి కోర్సులు
- కేంద్రానికి ప్రతిపాదనలు సిద్ధం

విశాఖలోని మెడ్ టెక్ జోన్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

వైద్య పరికరాల తయారీలో 'గ్లోబల్ హబ్'గా చెప్పబడుతున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సమీపంలోని నడుపూరు వద్దగల ఎపి మెడ్‌టెక్ జోన్ (ఎఎంటిజెడ్)లో గ్రీన్‌ఫీల్డ్ గ్లోబల్ యూనివర్సిటీ ఏర్పాటు కానుంది. ఈ మేరకు సంస్థ యాజమాన్యం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. 2025–26 విద్యా సంవత్సరం నుంచి గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, పిహెచ్‌డి కోర్సుల్లో అడ్మిషన్లను ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులతో పిపిపి విధానంలో త్వరలో యూనివర్సిటీని తెచ్చుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం వైద్య పరికరాలు తయారు చేసే కంపెనీలతో టైఅప్ చేసుకోనున్నారు. ఆయా పరిశ్రమలకు ఎటువంటి నైపుణ్యాలున్న వారు అవసరమున్నదీ తెలుసుకోవడంతోపాటు కోర్సు పూర్తి చేసిన వారు ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే విషయం కూడా కసరత్తు చేస్తున్నారని సమాచారం.

ఏం జరుగుతోంది?

145 వైద్య పరికరాలను తయారు చేసే కంపెనీలకు దీంట్లో స్థలాలను మెడ్‌టెక్ జోన్ యాజమాన్యం ఇస్తూ వారి ఉత్పత్తులు దేశంలోనూ, ఇతర దేశాలకూ డెలివరీ అయ్యేలా పర్యవేక్షణ చేస్తోంది. నడుపూరు, పెదగంట్యాడలకు చెందిన వందల మంది రైతుల నుంచి కారుచౌకగా భూములను నాడు తీసుకున్నారు. నామమాత్రపు ధరకు 275 ఎకరాలను 2014–16 కాలంలో మెడ్‌టెక్ యాజమాన్యానికి ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. కోవిడ్–2019 కాలంలో వంద వెంటిలేటర్లను, 500 ఆక్సిజన్ సిలిండర్లను మెడ్‌టెక్ జోన్‌లో ఉత్పత్తి చేసి వివిధ రాష్ట్రాలకు, దేశాలకూ పంపారు. మెడ్‌టెక్ జోన్‌లోని కంపెనీలు ఎంఆర్‌ఐ మెషిన్స్, సిటి స్కాన్స్, హార్ట్ వాల్వ్‌లు, మాస్కులు, పేస్‌మేకర్లు ఉత్పత్తి చేస్తున్నాయి. రేడియో ఐసోటోప్స్‌ను కేన్సర్ కేర్ కోసం తయారు చేస్తున్నారు.

ఖరీదైన కోర్సులు

ఇప్పటికే పిపిపిలో వివిధ ప్రయివేట్ పరిశ్రమలతో కలిసి నడుస్తోన్న మెడ్‌టెక్ జోన్ 2025–26 విద్యా సంవత్సరం నుంచి మెడికల్ రెగ్యులేటరీ అప్రూవల్స్ అండ్ ఎంటర్‌ప్రూనర్షిప్ (ఎంబిఎ), మెడికల్ డివైసెస్ టెక్నాలజీ (ఎంటెక్), ఎంటెక్ బయో ఇంజనీరింగ్, పిహెచ్‌డి కోర్సులు సహా మెడికల్ టెక్నాలజీ, రెగ్యులేటరీ అఫైర్స్‌కు సంబంధించిన అకడమిక్ ప్రోగ్రాము‌ను అందించేందుకు సిద్ధమైంది. మెడ్‌టెక్ జోన్‌లో ఇప్పటికే 145 కంపెనీల భాగస్వామ్యం ఉండడంతో క్యాంపస్‌లోనే విద్యార్థులకు శిక్షణ లభిస్తుందని, పరిశ్రమ నిపుణులు అధ్యాపకులుగా, ప్లేస్‌మెంట్ ఇచ్చే రిక్రూటర్లుగా సేవలందిస్తారని తెలుస్తోంది. సుమారు 250 మంది విద్యార్థులతో యూనివర్సిటీని ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ రంగంలోని నిపుణులు చెబుతున్న ప్రకారం.. మెడికల్ టెక్నాలజీ, రెగ్యులేటరీ వ్యవహారాల్లో సరైన విద్యా మార్గాలు, పరిశోధనా అవకాశాలు లేకపోవడంతో మెడ్‌టెక్ యూనివర్సిటీ అంతర్జాతీయ సంస్థలతో కలసి పనిచేసి మెడికల్ డివైసెస్ రంగంలో అత్యధిక ఖర్చుతో కూడిన శిక్షణ ఇవ్వనుందని అధ్యాపకులు ఒకరు 'ప్రజాశక్తి'కి తెలిపారు.

వరద నష్టం అంచనాకు మంత్రుల కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఏర్పడిన వరద నష్టం అంచనా వేసేందుకు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నీరబ్‌కుమార్ ప్రసాదు ఉత్తర్వులు విడుదల చేశారు. డిజాస్టర్ మేనేజర్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా ఉండే ఈ కమిటీలో ఆర్థిక, పట్టణాభివృద్ధి, హోమ్, రెవెన్యూశాఖల మంత్రులు సభ్యులుగా ఉండనున్నారు.

జితేంద్ర చౌదరిపై దాడి హేయం

- ఆదివాసీ గిరిజన సంఘం

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ జితేంద్ర చౌదరి ఇంటిపై త్రిపుర రాష్ట్రంలోని అగర్తలలో ఆయన నివాసంలో విశ్వ హిందూ పరిషత్ గూండాలు దాడికి పాల్పడటాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోతా రామారావు, కిల్లో సురేంద్ర సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ హక్కుల చట్టాలు, రక్షణకు జితేంద్ర చౌదరి కృషి చేస్తున్నారని తెలిపారు. గిరిజనుల తరపున పోరాడుతున్న ఆయనను చూసి సహించలేక ప్రభుత్వ అండదండలతో విహెచ్‌పి గూండాలు ఈ దాడికి ఒడిగట్టారని పేర్కొన్నారు. తక్షణం వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

జెన్‌కో ఐదేళ్ల టారిఫ్ విడుదల

- పరిగణనలోకి తీసుకుని వేతనాలు, మరమ్మతులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జెన్‌కో ఐదేళ్ల టారిఫ్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) విడుదల చేసింది. 5వ నియంత్రణ కాలానికి (2024-25, 2028-29) సంబంధించిన టారిఫ్‌ను ఇఆర్‌సి కార్యదర్శి సోమవారం విడుదల చేశారు. ఎన్‌టిటిపిఎస్ 1, 2, 3 యూనిట్ల నుంచి డిస్కమ్‌లకు యూనిట్‌కు రూ.4.26లకు విద్యుత్ అందించాలని ఆదేశించింది. నాల్గవ యూనిట్ ధర రూ.4.01లుగా నిర్ణయించింది. రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్లాంట్ 1, 2, 3 యూనిట్ల నుంచి రూ.4.40లుగా, 4వ యూనిట్ నుంచి రూ.4.10లుగా నిర్ధారించింది. అయితే ఇందులో పునరుద్ధరణ, నిర్వహణ పనుల ఖర్చులను ఇఆర్‌సి పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పనులను జెన్‌కో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపింది. అనంతరం టారిఫ్‌ను పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. ఉద్యోగుల వేతనాలు సవరించిన ట్రూఅప్‌కు వెసులుబాటు ఉంటుందని తెలిపింది. పునరుత్పాదక విద్యుత్ అందుబాటులో ఉండే సమయంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నిబంధనల ప్రకారం థర్మల్ ప్లాంట్లు నడవాలని పేర్కొంది. ప్లాంట్లలో నిబంధనల ప్రకారం బొగ్గు నిల్వలు ఉండాలని ఆదేశించింది. నిబంధనల ప్రకారం లేకపోతే డిస్కమ్‌లు కమిషన్‌లో పిటిషన్ వేసే అవకాశం ఉందని తెలిపింది.

జగన్ పాస్‌పోర్టు వివాదంపై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

హైదరాబాద్ సిబిఐ కోర్టు ఐదేళ్ల గడువుతో పాస్‌పోర్టు ఇవ్వాలంటే ఏడాది గడువుతో ఇవ్వాలని విజయవాడ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలంటూ విజయవాడలోని ఎంపి, ఎమ్మెల్యేల కేసుల ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జగన్ హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌లో వాదనలు ముగిశాయి. ఈ నెల 11న తీర్పు వెలువరిస్తామని జస్టిస్ ఆర్ కృపాసాగర్ సోమవారం ప్రకటించారు. లండన్‌లో ఉన్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు వీలుగా ఐదేళ్ల కాలపరిమితితో పాస్‌పోర్టు ఇవ్వాలని హైదరాబాద్ సిబిఐ కోర్టు ఉత్తర్వులిచ్చింది. అయితే, విజయవాడలోని ఎంపి, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టులోని పరువు నష్టం కేసు పెండింగ్‌లో ఉన్నందున నిరభ్యంత పత్రం (ఎన్‌ఒసి) పొందాలని పాస్‌పోర్టు ఆఫీసర్ కోరారు. దీంతో విజయవాడ కోర్టు ఏడాదికే ఇవ్వాలన్న ఉత్తర్వులను జారీ చేయడం అన్యాయమన్నారు. విజయవాడ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పిపి లక్ష్మీనారాయణ ప్రతివాదన చేశారు. ఈ నెల 11న తీర్పు వెలువరిస్తానని ఆయన స్పష్టం చేశారు.

'ఉక్కు' పరిరక్షణకు చర్యలు

మొదటిపేజీ తరువాయి

బఫర్‌స్టాకును ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించాలని కోరారు.

కొత్త వేతన విధానం అమలు చేయాలి

ప్రస్తుతం స్టీలుప్లాంటులో 2017 జనవరి ఒకటో తేదీ నుండి కొత్త వేతన విధానం అమల్లోకి వచ్చినా ఇంతవరకు అమలు చేయలేదని తెలిపారు. 1982లో ప్లాంటు ఏర్పాటు సమయంలో సెయిల్‌తో సమానంగా వేతనాలు అమలు చేస్తామని హామీనిచ్చారని, సెయిల్ కొత్త వేతన విధానాలు అమల్లోకి వచ్చినా విశాఖ స్టీలు ప్లాంటు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. దీనికితోడు ఆరునెలలుగా ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు అందడం లేదని, ఉద్యోగులకూ జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోందని తెలిపారు. ఉద్యోగుల నుండి తీసుకున్న పిఎఫ్‌లు ఇపిఎఫ్‌ఒకు జమకావడం లేదని వివరించారు. లోన్ రికవరీల విషయంలోనూ ఇదే జరుగుతోందని తెలిపారు. ఇవన్నీ నిబంధనలకు విరుద్ధమని, అనైతికమని పేర్కొన్నారు. ప్రతినెలా 80 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నా వాటిని భర్తీ చేయడం లేదని తెలిపారు. దీనివల్ల అనేక నిర్వహణా సమస్యలు వస్తాయని, సాంకేతిక వైఫల్యాల వల్ల జరిగే ప్రమాదాల సంఖ్యా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉక్కు మంత్రిగా ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఏలేరుకు వరద ఉధృతి

- రాజుపాలెం వద్ద కాలువకు గండి
- గొల్లప్రోలలో నీట మునిగిన కాలనీలు, పంట పొలాలు
- ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పర్యటన

బాధితులతో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

రాజుపాలెంలో బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా కాకినాడ జిల్లా ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. రికార్డు స్థాయిలో 46,195 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తోంది. సోమవారం 25 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో గొల్లప్రోలులో జగనన్న కాలనీ, దళిత కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. ఇప్పటికే సుద్దగడ్డ కాలువ పొంగడంతో వారం రోజులుగా జగనన్న కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ఏలేరు జలాలను వదలడంతో ముంపు మరింత పెరిగింది. ఈ కాలనీలో 700 వరకూ కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో జాతీయ రహదారిపై వరద నీరు ప్రవహిస్తోంది. వరద ప్రభావంతో కిర్లంపూడి మండలం రాజుపాలెంలో ఏలేరు ప్రధాన కాలువకు గండిపడింది. దీంతో సుమారు 300 ఎకరాల్లోని పంట నీట మునిగింది. ఇసుక బస్తాలతో గండిని పూడ్చేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు.

ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సిఎం పర్యటన

ముంపునకు గురైన గొల్లప్రోలు జగనన్న కాలనీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటించారు. కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే వర్మ తదితరులతో కలిసి పడవపై ప్రయాణించి ముంపు బాధితులను కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించాలి : సిపిఎం

ఏలేరు ముంపు ప్రభావిత బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారిని ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. రాజుపాలెంలో సిపిఎం నాయకుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడారు. ఏలేరు ఆధునీకీకరణ పనులు చేపట్టకపోవడం వల్లే ఏటా ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఉపముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏలేరు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గెద్దనాపల్లి వద్ద భూపాలపట్నంలోని ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. బృందంలో సిపిఎం నాయకులు కె.సింహాచలం, సుబ్రహ్మణ్యం, దేవా, నాగేశ్వరావు ఉన్నారు.

ముంపు ప్రాంతాల్లో ముసురు సమస్య

- నీటిలోనే జక్కంపూడి కాలనీ
- సాయం కోసం అధికారులను నిలదీస్తున్న బాధితులు

దుకాణంలో తడిచిన పెయింటింగ్ డబ్బాలను శుభ్రం చేసుకుంటున్న సింగనగర్ వాసులు

ప్రజాశక్తి- కృష్ణాప్రతినిధి, విజయవాడ

బుడమేరు పరీవాహక ప్రాంతంలో వరద తాకిడికి గురైన ప్రజలను వరద కష్టాలు వీడటం లేదు. ముంపు నుంచి బయటపడిన ప్రాంతాల్లో సమస్యలు ముసురుకున్నాయి. వరద నీరు తగ్గుముఖం పట్టినా జక్కంపూడి కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంకా వరద నీరు అడుగులోతు ఉన్నాయి. పాముల కాల్వ వద్ద మైలవరం రోడ్డు ముంపులోనే ఉంది. దీంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరించలేదు. తాగునీరు తమ దాకా సరఫరా కావడం లేదని, గంటల కొద్ది ఎదురు చూస్తున్నా బిందెడు నీళ్లు దొరకడం లేదని పలువురు వాపోయారు. వాంబేకాలనీ, కండ్రిక, శాంతినగర్, సుందరయ్యనగర్, ప్రకాష్ నగర్ తదితర వరద ప్రాంతాల్లో జ్వరాల విపరీతంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తక్షణం ప్రభుత్వం ఎక్కడికక్కడ వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి, అవసరమైన చికిత్సలు చేసి, మందులను పంపిణీ చేసి, జ్వరపీడితులను ఆదుకోవాలని వరద ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

విఆర్‌ఒకు షోకాజ్ నోటీసు

వరద బాధితుడి కష్టం తీర్చాల్సిన విఆర్‌ఒ ఓ వరద బాధితుడి చెంప మీద కొట్టడం వివాదానికి దారి తీసింది. అజిత్ సింగ్‌నగర్ షాదీ ఖానా రోడ్డు 58వ డివిజన్‌లో ఆహారం, మంచినీరు కూడా సరఫరా చేయలేదని సచివాలయం 259 వార్డు విఆర్‌ఒ పి.విజయలక్ష్మిని స్థానికులు నిలదీశారు. దీంతో ఆమె దుర్భాషలాడుతూ పోలీసు సిబ్బంది ముందే ఓ వ్యక్తిపై చేయి చేసుకున్నారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆందోళనకు దిగారు. సహాయక చర్యల్లో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన జయలక్ష్మికి షోకాజు నోటీసు ఇచ్చినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో నిత్యావసర వస్తువులు తమకు అందడంలేదని ప్రశ్నించిన బాధితులపై అధికారులు దాడి చేశారు.

విష జ్వరాలతో ఇద్దరు మృతి

వరదల నేపథ్యంలో ప్రబలిన విష జ్వరాలతో ఎన్‌టిఆర్ జిల్లాలో ఇద్దరు మరణించారు. వారిలో విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన రొట్టా తన్విత (3), ఇబ్రహీంపట్నంలో పాలపర్తి జాన్‌వెస్లి (12) ఉన్నారు.

బుడమేరు ప్రవాహిక ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్

పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో బుడమేరు పరీవాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు తరలివెళ్లాని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సింగ్‌నగర్, గుణదల పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

గండ్ల పటిష్టతపై మంత్రి లోకేష్ సమీక్ష

ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్ - కవులూరు వద్ద పూడ్చిన బుడమేరు గండ్ల పటిష్టతపై మంత్రి లోకేష్ సమీక్షిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నారు. గండ్లు పడిన చోట 500 క్యూసెక్కుల నుండి 200 క్యూసెక్కులకు తగ్గిన సీపేజ్ లీకేజీని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వరద సహాయనిధికి విరాళాలు ఇవ్వండి

- ఎంబి విజ్ఞాన కేంద్రం విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ : గతంలో ఎన్నడూ లేనివిధంగా బుడమేరు, కృష్ణానది వరదలతో విజయవాడ ప్రాంత ప్రజలు ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయినందున దాతలు సహాయం అందించాలని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్టు చైర్మన్ పి.మధు, కార్యదర్శి పి.మురళీకృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వరదలు వచ్చి పది రోజులైనా ఇంకా వేలాది గృహాల్లో నీరు బయటకు పోలేదని, బట్టలు, విద్యుత్ పరికరాలు, ఆహార దినుసులు సర్వస్వం పనికి రాకుండా పోయాయని తెలిపారు. నీరు తగ్గినా కోలుకోవడానికి సమయం పడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎంబి విజ్ఞాన కేంద్రం సహాయక చర్యలు చేపట్టిందని, అక్కడే ఆహారం వండించి పంపిణీ చేస్తోందని తెలిపారు. 2020, 2021 సంవత్సరాల్లో కరోనా వచ్చినప్పుడు ఐసోలేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించిందని, ప్రజలు కోలుకొనే వరకు భరోసా కల్పించి వివిధ రూపాల్లో సాయం అందించిందని గుర్తుచేశారు. తాజాగా సంభవించిన వరద సహాయ నిధికి దాతలు విరివిగా విరాళాలు పంపాలని కోరారు. వివరాళాలు పంపాల్సిన అకౌంట్ వివరాలను వెల్లడించారు.

A/c name: MAKINENI BASAVA PUNNAIAH VIGNANA KENDRAM
A/C number : 37665461532.
IFS code : SBIN0020343 (Current Accounts)
PAN NO: AADTM8426F
GST NO: 37AADTM8426F1ZF

జత్వాని కేసులో న్యాయ విచారణ

- మహిళా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

పోలీస్ అధికారులను కలిసిన జత్వాని, మహిళా సంఘాల ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సినీనటి కాదంబరి జత్వానిని అక్రమంగా అరెస్ట్ చేసి వేధించిన కేసులో నిజాలు నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించాలని మహిళా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం సినీ నటి, బాధితురాలు జత్వానితో కలిసి ఐక్యవేదిక నేతలు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సుంకర పద్మశ్రీ మీడియాతో మాట్లాడారు. నిందితులైన పోలీసు అధికారులు, ఇతరులను శిక్షించాలని ఈ సందర్భంగా మహిళా నేతలు డిమాండ్ చేశారు. విద్యాసాగర్ ఇచ్చిన ఫోర్జరీ డాక్యుమెంట్ కేసులో ఆమెను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచడంలో కుట్ర ఉందన్నారు. దీని వెనుక రాష్ట్ర పోలీసులు భాగస్వాములైనట్లు ప్రాథమిక సమాచారం మేరకు అర్థమవుతోందన్నారు. ముంబై పోలీసు అధికారులు జత్వాని గురించి విజయవాడ సిపికి లేఖ రాశారని, ఆ సమాచారాన్ని కోర్టుకు అందించకుండా ముంబైలో జిందాల్‌పై పెట్టిన కేసును ముగించారన్నారు. బాధితురాలు జత్వాని మాట్లాడుతూ తన ఆస్తులు తాను నిర్వహించుకోవడం చేతకాని విద్యాసాగర్ తప్పుడు ఫిర్యాదు చేశారని అన్నారు. ఐపిఎస్ అధికారులు కాంతిరాణాటాటా, విశాల్‌గున్నీ, సీతారామాంజనేయులు, విద్యాసాగర్‌తో చేతులు కలిపారన్నారు. ఉగ్రవాదుల మాదిరిగా తనను విజయవాడకు తీసుకువచ్చి చిత్రహింసలు పెట్టారన్నారు. తనను లైంగికంగా వేధించారని తన మీద తప్పుడు అఫిడవిట్ ఫైల్ చేశారని, హోమ్ మినిస్టర్‌ను కలవడానికి కూడా ఇంతవరకు అనుమతినివ్వలేదని జత్వాని వెల్లడించారు. ఫోర్జరీ డాక్యుమెంట్‌తో తనపై కేసు పెట్టారన్నారు. ఏడు రోజులు పోలీస్ కస్టడీలో తనను ఉంచి, ఎవరికీ తెలియకుండా అనేక చిత్రహింసలకు గురిచేశారని ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందన్నారు.

వరద బాధితులకు విరాళాల వెల్లువ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్)కి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. వివిధ రంగాలకు చెందినవారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సోమవారం విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి ఇందుకు సంబంధించిన చెక్కు, నగదును అందజేశారు. విశాఖపట్నంకు చెందిన జిఎంఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు చల్లా ప్రసన్న, సిఇఒ మనోమేరాయ్ రూ.2.5 కోట్లు అందించారు. ఎఐజి హాస్పిటల్స్ చైర్మన్ డి నాగేశ్వరరెడ్డి, వెల్‌జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్‌రావు, మెప్మా తరపున ఐఎఎస్ తేజ్ భరత్, లలితా జ్యూయలరీ అధినేత ఎం కిరణ్ కుమార్ రూ.కోటి చొప్పున ఇచ్చారు. ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50 లక్షలు, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యాన సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17.50 లక్షలు, సిద్ధార్థ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థి అమ్మన్న రూ.15 లక్షలు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షలు, ఎన్‌ఆర్‌ఐలు సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్ బాబు, వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు. ఎపి ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుంచి డాక్టర్ ఐ బాబ్జిశ్యామ్ కుమార్ రూ.6 లక్షలు, బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవరబాబు-వెంకటరమా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ సంస్థ, ది అలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, మండపేట నియోజకవర్గం నుంచి రైస్ మిల్లర్స్, వల్లూరి రవీంద్రనాథ్, తేజ్, రూ.5 లక్షలు చొప్పున అందించారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం తరపున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు రూ.4 లక్షలు అందించారు. టి సతీష్, పాలడుగు పార్వతిదేవి రూ.3 లక్షలు చొప్పున ఇచ్చారు. ప్రసాద్ నాయుడు, గాంధీ వసుమతి రూ.2,00,116 చొప్పున అందించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున రూ.1.5 లక్షలు ఇచ్చారు. టి కిషోర్ కుమార్ రూ.1,11,116, కొత్తపల్లి గాంధీ, కెవిఎస్‌వి ప్రసాద్, యలమంచిలి విమలాబాయ్, తోటకూర రాజారత్నం బాబు, గారపాటి శ్రీలక్ష్మి, పులి వెంకటేశ్వర్లు రూ.1 లక్ష చొప్పున అందించారు. కె ప్రభాకర్‌రావు, రోటరీ క్లబ్ తరపున ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు రూ.75 వేలు చొప్పున అందించారు. కరుసల శైలజా, ఎ బాలాజీ ప్రసాద్, జిఎన్‌బివి ప్రసాద్ రావు రూ.50 వేలు చొప్పున అందించారు. కరణం పద్మజ బంగారపు ఉంగరం ఇచ్చారు. చలసాని సుబ్బారావు రూ.40 వేలు, చలసాని భార్గవి రూ.32 వేలు, జి సాంబశివరావు, ఆర్ రాధాకృష్ణ రూ.10 వేలు చొప్పున అందించారు.

మంత్రి లోకేష్‌కు పలువురు అందజేత

వరద బాధితులను ఆదుకునేందుకు మంత్రి లోకేష్‌కు పలువురు విరాళాలు అందించారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, గూడూరు నియోజకవర్గ టిడిపి నేతలు కలిసి రూ.34,47,442 ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ప్రకాశ్ ఆర్ట్స్ చైర్మన్ సిడివి సుబ్బారావు రూ.25 లక్షలు, చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన డాలర్స్ దివాకర్ రెడ్డి, విజయవాడకు చెందిన పివిఎస్ లేబరేటరీస్ అధినేత పివి శేషయ్య రూ.10 లక్షలు చొప్పున అందజేశారు. పెనమలూరుకు చెందిన ఎంవిఆర్ చౌదరి రూ.5 లక్షలు అందజేశారు. కాకినాడకు చెందిన యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ సంస్థ అధినేత ఎం విజయ్ రూ.2 లక్షలు, మచిలీపట్నంకు చెందిన ఎస్ఆర్‌వై రామనాథ్ దేవీప్రసాద్, ఎస్ఆర్‌వై శిల్పా దేవి రూ.లక్ష చొప్పున అందించారు.

చర్చలు ఫలించలేదు

ఆప్ నేత సిసోడియా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ

కాంగ్రెస్‌తో ఆప్ చర్చలు ఫలించలేదని ఆమాద్మీ పార్టీ నాయకుడు మాజీ డిప్యూటీ సిఎం సిసోడియా తెలిపారు. పొత్తు చర్చలు విఫలమయ్యాయని, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు తాము సిద్ధమని ఆప్ చీఫ్ సుశీల్ గుప్తా ప్రకటించిన కొద్దిసేపటికే సిసోడియా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులను రెండు రోజుల క్రితం కాంగ్రెస్ మార్చడం ద్వారా ఈ చర్చలను బలహీనపరిచిందని సిసోడియా అన్నారు.

41 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ రెండు జాబితాలను ఇప్పటికే విడుదలజేసింది. మిగతా స్థానాలకు అభ్యర్థులను తరువాత వెల్లడిస్తానని తెలిపింది. ఆప్ సోమవారం విడుదల చేసిన జాబితా ప్రకారం ఆ పార్టీ హర్యానా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనురాగ్ ధండా కలయత్ నుంచి పోటీ చేస్తున్నారు. కీలక నాయకులు ఇందు శర్మ భివానీ నుంచి, వికాస్ నెహ్రా మెహం నుంచి, బిజేందర్ రోహతక్ నుంచి పోటీ చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ హర్యానాలో కలిసి పోటీ చేశాయి.

ఏజెన్సీ ప్రాంతాల్లో అప్రమత్తం

- టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలపై ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, చేపడుతున్న సహాయక చర్యలపై సోమవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సిఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వాహనాలు, వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్లను ఉపయోగించాలని, కాలువల్లో వరద ప్రవాహాలు, గట్లు పటిష్టతను డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేయాలని ఆదేశించారు. విజయవాడలో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్తు పునరుద్ధరణ పూర్తయ్యిందన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, మెడికల్ క్యాంపులు కొనసాగించాలని సిఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మిగిలిన 5 టవర్ల పరిధిలో కూడా సిగ్నల్స్ పునరుద్ధరణ త్వరగా చేపట్టాలన్నారు. భారీ వర్షాలు కురిసిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, తూర్పుగోదావరి కలెక్టర్లతో మాట్లాడిన సిఎం పలు సూచనలు చేశారు. ఎర్రకాలువకు వరద ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, డ్రోన్ల ద్వారా బ్రీచ్‌పాయింట్స్ కూడా గుర్తించాలని అన్నారు. ఏలేరు రిజర్వాయర్‌లోకి వచ్చే ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకోవాలని, ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ఏలూరు రిజర్వాయర్ కెనాల్స్ పరిధిలో గండ్లు పడే అవకాశం ఉన్న 3 ప్రదేశాలను గుర్తించామని అధికారులు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే మరమ్మతులు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ధవళేశ్వరం వద్ద ఆదివారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశామని, నీటి ప్రవాహం తగ్గడంతో అది ఉపసంహరించామని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు తెలిపారు.

సిఎం మాజీ వ్యక్తిగత కార్యదర్శిపై సస్పెన్షన్ ఎత్తివేత

సిఎం చంద్రబాబు మాజీ వ్యక్తిగత కార్యదర్శి పెండ్యాల శ్రీనివాసరావుపై గత వైసిపి సస్పెన్షన్ వేటువేసింది. ఆ సస్పెన్షన్‌ను కూటమి ప్రభుత్వం సోమవారం ఎత్తివేసింది. అభియోగాలు నిరూపణ కాలేదన్న విచారణ కమిటీ నివేదిక మేరకు సస్పెన్షన్ కాలాన్ని రెగ్యులరైజ్ చేస్తూ, సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

మున్సిపల్ కార్మికుల వెతలు తీర్చాలి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్
- వందల మందికి రెండే టాయిలెట్లు
- సాయంత్రం 4 తరువాత భోజనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద ముంపు ప్రాంతాల్లో పనిచేసేందుకు విజయవాడ వచ్చిన రాష్ట్రంలో వేర్వేరు మున్సిపాలిటీలకు చెందిన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వరద ప్రాంతాల్లో వీధుల్లో చెత్తాచెదారం తొలగించేందుకు రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల నుండి 8 వేల మంది కార్మికులను వారం రోజుల క్రితం విజయవాడకు తీసుకొచ్చారని తెలిపారు. వారికి సమయానికి అల్పాహారం గానీ, భోజనం గానీ అందడం లేదని పేర్కొన్నారు. కార్మికులు రోజుకు 10 నుండి 12 గంటలు నీళ్లలోనే నానుతున్నారని తెలిపారు. ఉడికీ ఉడకని భోజనం పెడుతున్నారని, ఉదయం టిఫిన్ 11 గంటలు దాటినా పెట్టడం లేదని, సాంబారుతో కలిపి పెడుతున్న భోజనం తినడానికి పనికి రావడం లేదని అన్నారు. రవాణా సదుపాయాలు సరిగ్గా లేవని, వారం రోజులుగా నీళ్లలో ఉండటంతో కాళ్ళు, చేతులు వాచి పుండ్లు పడ్డాయని వివరించారు. రెండు, మూడు రోజులు మాత్రమే పని చేయాలని చెప్పి తీసుకొచ్చి వారం రోజులుగా నిర్బంధించి పనిచేయిస్తున్నారని పేర్కొన్నారు. మంచి భోజనం పెట్టమని అడిగినా, దుస్తులు లేవు ఇంటికెళ్తామన్నా ఉద్యోగంలోంచి తీసేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. కాకినాడ నుండి వచ్చిన కార్మికులకు సాయంత్రం నాలుగు గంటల వరకూ భోజనం పెట్టలేదని పేర్కొన్నారు. తీసుకెళ్లేటప్పుడు వాహనంలో తీసుకెళుతున్నారని, తిరిగి వచ్చేటప్పుడు నాలుగు నుండి ఐదు కిలోమీటర్లు నడిచి రావాల్సి వస్తోందని అన్నారు. పైగా కొందరు అధికారులు ఇష్టం వచ్చినట్లు తూలనాడుతున్నారని, చెప్పినన్ని రోజులు ఉండాలని బెదిరిస్తున్నారని ఉమామహేశ్వరరావు తెలిపారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణకు సమస్యను వివరిస్తే సోమవారం సాయంత్రానికి వారిని తిరిగి పంపిచేస్తామని చెప్పారని, కానీ అమలు జరపలేదని తెలిపారు. రోజంతా కష్టపడి పనిచేసినా ఆకలి తీరేవరకూ అన్నం పెట్టడం లేదని, ఎక్కడన్నా ఇస్తే తెచ్చుకుని తినండని అధికారులు చెబుతున్నారని వివరించారు. పైఖర్చుల కోసం తెచ్చుకున్న డబ్బులు నాలుగు రోజుల క్రితమే అయిపోయాయని, తెచ్చుకున్న దుస్తులు పాడై ఉతుక్కునే అవకాశం కూడా లేదని తెలిపారు. కొంతమంది మహిళా కార్మికులకు నడుంలోతు నీళ్లలోకి వెళ్లి చెత్తను తీసుకు రావాల్సి వస్తోందని వివరించారు. కార్మికులు ఉంటున్న షెల్టర్లలో ఎక్కువ మంది జ్వరాల బారినపడ్డారని తెలిపారు. వందల మంది ఉన్నా ఒకటీ రెండు టాయిలెట్లు మాత్రమే పెట్టారని, కొన్నిచోట్ల మొబైల్ టాయిలెట్లు పెట్టినా నీటి సదుపాయం కల్పించలేదని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులను తిరిగి వారి పట్టణాలకు పంపించాలని కోరారు. అనారోగ్యం పాలైన కార్మికులకు వైద్య సేవలు అందించి అవసరమైన మందులు ఇప్పించాలని, కార్మికులను ఉద్యోగాల నుండి తొలగిస్తామనే బెదిరింపులు మానుకోవాలన్నారు. వారందరికీ బూట్లు, చేతితొడుగులు ఇవ్వాలని కోరారు. అవసరమైన మేరకు భోజనం, నీటి వసతి, టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

బీమా ప్రత్యేక కేంద్రంలో తొలి రోజు 186 క్లయిములు నమోదు

- 51 బీమా కంపెనీలకుగాను 21 హాజరు
- ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా 2 వేల మంది దరఖాస్తు

ప్రజాశక్తి- విజయవాడ

భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతోపాటు చిన్న, మధ్య తరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లయిములను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం ప్రారంభమైంది. విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమైన ఈ కేంద్రానికి తొలి రోజు 186 మంది క్లయిముదారులు (ద్విచక్ర వాహనాలు, కార్ల యజమానులు) హాజరయ్యారు. ఆయా కంపెనీలకు సంబంధించి ఆహ్వానించిన 51 జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకుగాను తొలి రోజు 21 కంపెనీల ప్రతినిధులు వచ్చారు. నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాల క్లయిములు, అసెస్‌మెంట్ల ఫారాలను క్లయిముదారులు పూర్తి చేసి ఆయా కంపెనీల ప్రతినిధులకు అందజేశారు.

తొలి క్లయిమ్ పరిష్కరించిన విజయవాడ న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ

మొదటి ఫ్లడ్ క్లయిమ్‌ను విజయవాడ న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారు అందజేశారు. కంపెనీ నాన్మోట్ క్లయిమ్స్ హబ్ వారు ఫ్లడ్ క్లయిమ్‌ను 24 గంటల వ్యవధిలో సెటిల్ చేశారు. 36 గంటల్లో మరో ఐదు క్లయిముల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ తెలిపారు. విజయవాడ లబ్బీపేట వెటర్నరీ హాస్పిటల్ రోడ్‌లో ఉన్న దత్తసాయి వేమూరి టవర్స్ 3వ అంతస్తులోని తమ హబ్‌లో సంప్రదించాలని ఆ కంపెనీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పది రోజుల వ్యవధిలో ముందస్తుగానే రెండు వేలకుపైగా ఆన్‌లైన్ ద్వారా బాధిత వాహనదారులు క్లయిమ్ ఫారాలను పూర్తి చేసి పంపినట్లు ఈ కేంద్రం నిర్వాహక పిఆర్‌ఒ సుజిత్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ప్రస్తుత వరద పరిస్థితి, దెబ్బతిన్న వాహనాలను అంచనా వేస్తే ఐదారు వేల మంది వాహనదారులు రావచ్చని వివరించారు. ఈ కేంద్రం ఉదయం ప్రారంభమవుతుందని ప్రచారం చేసినా మధ్యాహ్నం ప్రారంభించారు. ఇంకా వరద ముంపులో ఉండడం వల్ల ఎక్కువమంది వాహనాలను తమ వాహనాలను తీసుకురాలేకపోయారు. వాహనం కండిషన్ చూసిన తర్వాతే ఎంత క్లయిమ్ వస్తుందో చెపుతామని ఆయా కంపెనీల ప్రతినిధులు ప్రకటించారు. ప్రత్యేక కేంద్రం ముగిసేలోపు క్లయిమ్ దరఖాస్తులు సమర్పిస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రటరీ జె.నివాస్, డిప్యూటీ సెక్రటరీ నూరల్ పర్యవేక్షించారు. బజాజ్ అలియాన్జ్, ఇఫ్కో-టోకియో, జ్యూరిచ్ కోటాక్, రాయల్ సుందరం, ఐసిఐసిఐ లాంబార్డ్, టాటా-ఎఐజి, లిబర్టీ, మాగ్మా హెచ్‌డిఐ, శ్రీరామ్, నేషనల్ ఇన్సూరెన్స్, ది ఓరియంటల్, నవీ, న్యూ ఇండియా, గో డిజిట్, యునైటెడ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో, యూనివర్సల్ సోంపో, ఎస్‌బిఐ, జూనో, రిలయన్స్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్నేరులో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి- నందిగామ : మున్నేరులో ఓ యువకుడు గల్లంతయ్యాడు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పాత దళితవాడకు చెందిన మాడుగుల గోపీచంద్ (చంటి) (22), ఆయన తండ్రి సల్మాన్ రాజు, స్నేహితుడు పి.రోశయ్య నందిగామ మున్నేరు పెద్ద బ్రిడ్జివద్దకు చేరుకున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరులో గోపీచందు, రోశయ్య దిగారు. కొద్దిసేపటి తర్వాత గోపీచందు గల్లంతయ్యారు. రోశయ్య ఒడ్డుకు చేరారు. రూ. రెండువేల పందెం కోసం ఇరువురూ మున్నేరులో దిగినట్లు సమాచారం. రోశయ్యను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

'కొల్లేరు' కల్లోలం!

- పోటెత్తుతున్న వరద నీరు
- జల దిగ్బంధంలో లంక గ్రామాలు
- దిక్కుతోచని స్థితిలో జనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

బుడమేరు నుంచి పోటెత్తుతున్న వరదతో కొల్లేరులో కల్లోలం నెలకొంది. లంక గ్రామాల ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఓ పక్క, అక్కడ ఉండలేని పరిస్థితి మరోపక్క వెంటాడుతోంది. ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, నిత్యావసర వస్తువుల అందజేతలో అధికారులు నిమగ్నమయ్యారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, ఉండి, కైకలూరు నియోజకవర్గాల పరిధిలో 120 కొల్లేరు లంక గ్రామాలు ఉన్నాయి. బుడమేరు, రామిలేరు నుంచి వరద నీరు వచ్చి కొల్లేరులో పడుతుండడంతో లంకల్లోని ప్రధాన రహదారులు, గ్రామాల్లోని రోడ్లపై లోతుకుపైగా నీళ్లు చేరాయి. గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దాబాలపైకి వెళ్లి జనం కాలం గడుపుతున్నారు. మండవల్లి మండలం ఉనికిలి, కలిదిండి మండలం ఐంకపేట, నున్నపాడు, పెదపాడు మండలం గోగుంట, కొక్కిరాడ, ఆర్‌పిపాలెం, సకల చొట్టపల్లికి చెందిన గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. కైకలూరు మండలం కొట్టాడ, పెంచులమర్రు వంటి గ్రామాల్లోకి వరద నీరు చేరడంతో పునరావాస కేంద్రాలకు తరలించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. దాదాపు వెయ్యి మందిని ఇప్పటి వరకూ పునరావాస కేంద్రాలకు తరలించినట్లు లెక్కలు చెబుతున్నాయి. వరద ప్రభావిత గ్రామాల్లోని కైకలూరు నియోజకవర్గంలో దాదాపు 339 కుటుంబాలకు, పెదపాడు మండలంలో 860, కలిదిండిలో 80 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందించినట్లు అధికారులు తెలిపారు. కొల్లేరు నీటిమట్టం ప్రస్తుతం 3.4 మీటర్లకు చేరుకుంది. రహదారులన్నీ నీటమునగడంతో పడవలపైనే అధికారులు గ్రామాలకు వెళ్తున్నారు. కొవ్వాడ లంక, పెనుమాకలంక, తక్కెళ్లపాడు, నృత్యశాల్లి తదితర గ్రామాలు వరదలో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. కొల్లేరుకు వరద మరింత పెరిగితే పెద్ద ఎత్తున గ్రామాలకు భారీ నష్టం ఉంటుంది.

మండవల్లి మండలం నందిగామ లంకలోకి చేరిన వరద నీటిలో గ్రామస్తులు

ఊళ్లో రోడ్లన్నీ మునిగిపోయాయి

ఊళ్లోకి వరద నీరు రావడంతో రోడ్లన్నీ మునిగిపోయాయి. దాదాపు 350 కుటుంబాలు నందిగామ లంకలో ఉన్నాయి. పల్లపు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ఎటూ వెళ్లలేని పరిస్థితి ఉంది. బయటకు వెళ్లాలన్నా దారిలేకుండా పోయింది. ఇళ్లు విడిచి శిబిరాలకు వెళ్తే ఇళ్లలోకి పాములు చేరడం, ఇళ్లు దెబ్బతినే పరిస్థితి ఉంది. బయటకు వెళ్లలేక ఉన్న సరుకులనే జాగ్రత్తగా వాడుకుంటున్నాం. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

-నేతల నాగరాజు, సర్పంచ్, నందిగామ లంక

సర్వం కోల్పోయాం

వరదలకు ఇళ్లలోకి నీళ్లొచ్చాయి. ఇప్పటికే పంటలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయాం. ఇప్పుడు వరద నీటికి ఇళ్లన్నీ నాని దెబ్బతింటున్నాయి. ఇంట్లో సామాన్లన్నీ పాడైపోతున్నాయి. సామాన్లు తరలించే పరిస్థితి కూడా లేకుండాపోయింది.

-ఎలిజిబెత్ రాణి, గోగుంట, పెదపాడు మండలం

వరద నిలకడగా ఉంది

కొల్లేరు నీటిమట్టం ప్రస్తుతం 3.4 మీటర్ల వరకూ ఉంది. రెండు రోజులుగా వరద నిలకడగానే ఉంది. నీటిమట్టం 3.8 మీటర్ల వరకూ ప్రమాదం ఉండదు. కలిదిండి, మండవల్లి, పెదపాడు వంటి మండలాల్లో వరద నీరు చేరిన పలు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాం. వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ సాగుతోంది. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

-ఖాజావలీ, ఆర్‌డిఒ, ఏలూరు

హంద్రీ, కెసికెనాల్‌ను సంరక్షించండి

- కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాల ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నీటి కాలుష్యం, పిచ్చి మొక్కలను తొలగించి హంద్రీ, కెసి కెనాల్‌ను సంరక్షించాలని కోరుతూ హంద్రీ, కెసి కెనాల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఎం.రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, జెవివి జిల్లా అధ్యక్షులు బిడి సుధీర్ రాజు మాట్లాడారు. హంద్రీ నది, కెసి కెనాల్‌లో వేస్తున్న చెత్తాచెదారంతో నీరు కలుషితమై దుర్వాసన వస్తోందన్నారు. హంద్రీ నది కంపచెట్లతో నిండిపోయిందని తెలిపారు. వెంటనే వీటిని తొలగించి నది సంరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హంద్రీ నదిపై చెక్ డ్యామ్‌లను నిర్మించాలని, కెసి కెనాల్‌ను శుభ్రం చేసి రెండువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ కల్కూర, తెలుగు భాషా వికాస ఉద్యమ నాయకులు జెఎస్ఆర్కే శర్మ, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, ఐఎఫ్‌టియు నాయకులు నాగన్న, స్టీరింగ్ కమిటీ నాయకులు ఎఆర్‌కె డేవిడ్, ప్రజా పరిరక్షణ సమితి నాయకులు పద్మా నంద యోగి, పురుషోత్తం, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రకాశం బ్యారేజీకి తగ్గిన వరద

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకాశం బ్యారేజీకి సోమవారం వరద పోటు తగ్గింది. ఎగువ నుంచి 3,46,702 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,48,500 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి, 202 క్యూసెక్కుల నీటిని కాలువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి ఎగువ నుంచి 2.28 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. 2.28 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి 1.38 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల జలాశయానికి 2.06 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. 2.05 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల దిగువన వర్షాలు కురుస్తుండడం, ఖమ్మం జిల్లా మున్నేరు, బుడమేరు వాగు, కట్టలేరు ప్రవాహం కూడా కలుస్తుండడంతో ప్రకాశం బ్యారేజీకి వరద నీరు వచ్చి చేరుతోంది.

'సుప్రీం'కు దేవినేని అవినాష్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల అవినాష్‌కు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టులో దేవినేని అవినాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఏడాది

- మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి ఏడాది గడుస్తోందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. గత అరాచక పాలనలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ సోమవారం బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామని తెలిపారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి ప్రాణాలనైనా తీస్తారని విమర్శించారు. అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూ.3 వేలకోట్ల మోసం అని రూ.30 పైసలు కూడా బయటపెట్టలేకపోయారని తెలిపారు. చంద్రబాబు చొరవ వల్లే విరాళాలు వరదలా పోటెత్తుతున్నాయని, యంత్రాంగం జోరుగా పనిచేస్తోందని అన్నారు. అబద్ధాలు, అక్రమ మార్గాలను నమ్ముకున్న వైసిపికి, జగన్‌కు భవిష్యత్తు లేదన్నారు.

మా సమస్యలు పట్టవా..?

- అనంత కలెక్టరేట్ ఎదుట శ్రీసత్యసాయి, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పెండింగ్ వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శ్రీసత్యసాయి, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు ఆందోళన బాట పట్టారు. ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తోన్నా ప్రభుత్వంలో చలనం రాకపోవడంతో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. తమ సమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ముందుగా టవర్ క్లాక్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు కార్మికులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. సిఐటియు నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తున్నామని నాయకులు చెప్పడంతో కొద్దిమంది నాయకులు, కార్మికులను పోలీసులు లోపలికి అనుమతించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ సత్యసాయి, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు, సిఐటియు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరా కార్మికులు తమ వేతనాల కోసం ప్రతి మూడు నెలలకొకసారి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తక్షణమే కార్మికుల బకాయి వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించాలని, క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ విధానాన్ని ఉపసంహరించాలని కోరారు. తొలగించిన కార్మికులను వీధుల్లోకి తీసుకోవాలని, కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై స్పందించిన కలెక్టర్... వేతనాల సమస్యపై రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి, శ్రీ సత్యసాయి కార్మికుల యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, తాగునీటి సరఫరా కార్మికులు

వరదకు బాధిత ఆశాలకు డ్యూటీలు వద్దు

- ఎపి ఆశా వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరదకు గురై బాధితులుగా ఉన్న ఆశా వర్కర్లకు విధుల నుంచి 10 రోజులు మినహాయింపు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కోరింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నిరాశ్రయులైన ఆశా వర్కర్లను యూనియన్ ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల తదితరులు సోమవారం పరామర్శించారు. విజయవాడలోని ఊర్మిళానగర్, భవానిపురం, సింగ్ నగర్ వాంబే కాలనీ, పాత రాజరాజేశ్వరి పేట తదితర ప్రాంతాల్లోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ వరదల వల్ల నిలువ నీడ లేకుండా పోయిన ఆశా వర్కర్లను యూనిఫామ్‌తో విధులకు రావాలని అధికారులు వేధించడం సరైంది కాదని, ముంపునకు గురైన ఆశాలకు తక్షణమే విధుల నుంచి మినహాయింపు ఇచ్చి యూనిఫామ్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాయకులు శ్రీలక్ష్మి హవీల, సిఐటియు నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

SRIKAR Biotech Pvt. Ltd
Plot No. A11 & A12/1, Road No.1 & 12, IP Nacharam, Medchal- Malkajgiri District, Hyderabad-500076, Telangana State, India

NOTIFICATION

In Pursuance to the Order No-SO 2900(E) dated 24-10-2015, and its amendment dated 30-12- 2017 issued by department of Agriculture and Co-operation and Farmers Welfare, Ministry of Agriculture and Farmers Welfare. Govt. of India. **M/s Srikar Biotech Pvt. Ltd.** hereby notifies that it intends to market in the state of ANDRAPRADESH 100% water soluble NPK Mixture fertilizers as per specification given below:

1. NPK 24-24-16 (SRI NUTRI SATTHA)
2. NPK 19-19-19 (TRIPLE POWER)
3. NPK. 13-40-13 (HIGH POWER)
4. NPK 15-8-35 (SRI NUTRI GREEN)
5. N:16 P:0 K: 9 S:19 (HILY)
6. NPK 10-5-30 (SRI NUTRI RAJA)

In above water-soluble Fertilizers, the detailed specification is **1. NPK 24-24-16** (Moisture- 0.5% max, Total Nitrogen-24.00% min, Water soluble P205-24.00% min, Water soluble K20- 16.00% min, Insoluble matter-.5% max) **2. NPK 19-19-19** (Total Nitrogen-19.0% min, Water soluble Phosphate as P205-19.0% min, Water soluble Potash as K2O-19.0% min, Matter insoluble in water-0.5% max, Moisture-0.5% max) **3. NPK 13-40-13** (Total Nitrogen-13.0% min, Water soluble phosphate as P205-40.0% min, Water soluble Potash as K20-13.0% min, Sodium as NaCL on dry basis-0.15% max, Matter insoluble in water-0.5% max) **4. NPK 15- 8-35** (Total Nitrogen N-15%, Total Phosphorus P-8%, Total Potassium K-35%, Carbon Zymogen powder C-2C, Potassium Fulvic-4%, Humidity-Max 4%, Solubili- ty-100% PH Data 6-7) **5. N:16 P:0 K: 9 S:19** (Total Nitrogen-16%, Phosphorus-0%, Potassium- 9%, Sulphur- 19%) **6. NPK 10-5-30** (Total Nitrogen percent by weight-10.0% min, Water soluble Phosphates as P205-5.0%min, Water soluble Potash as K20- 30.0%min).
We assure that all procedures as laid out in the notification shall be followed and adhered to:

Thanking You.
Yours Truly,
For Srikar Biotech Pvt. Ltd.
Sd/- Linga Srinivasa Rao
Managing Director

నాలుగు నెలల్లో 43 వేల కోట్ల అప్పు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నాలుగు నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం 43 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పు చేసింది. ద్రవ్య, ఆదాయ లోటు కూడా భారీగానే రికార్డయింది. ఈ మేరకు ప్రధాన గణాంకాధికారి కార్యాలయం తాజాగా నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం అప్పులు కాకుండా, పన్నులు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా ఏప్రిల్ నుంచి జులై వరకు రూ.44,822 కోట్లు ఖజానాకు చేరింది. ఇందులో జిఎస్‌టి, భూములపై ఆదాయం, పన్నులు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, కేంద్రం ఇచ్చిన గ్రాంట్లు వంటివి కలిపి రూ.41 వేల కోట్ల వరకు ఉంది. రాష్ట్ర అవసరాలకు ఆ మొత్తం చాలకపోవడంతో రుణాల ద్వారా రూ.43,058 కోట్లు సమకుర్చుకున్నారు. నెలకు దాదాపు 11 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. అయితే, రూ.87,282 కోట్లు మేర ఖర్చులయ్యాయి. ఆదాయానికి, వ్యయానికి మధ్య అంతరాన్ని రుణాలతోనే భర్తీ చేయాల్సి వచ్చిందని నివేదికలో పేర్కొన్నారు. ఈ అంతరం కారణంగానే లోటు కూడా గణనీయంగా నమోదైనట్లు తేలింది. ఆదాయ లోటు ఏకంగా 137.59 శాతంతో రూ.40,234 కోట్లుగా రికార్డుకాగా, ద్రవ్యలోటు కూడా 83.92 శాతంతో రూ.42,580 కోట్లకు చేరుకున్నట్లు తేలింది.

అంతా రెవెన్యూ ఖర్చులే

మొత్తం ఖర్చు రూ.87,282 కోట్లలో రెవెన్యూ వ్యయమే ఏకంగా రూ.85,056 కోట్ల వరకు ఉండడం గమనార్హం. అలాగే మొత్తం వ్యయంలో సేవా రంగానికే రూ.49 వేలకోట్ల వరకు ఖర్చు చేయడంతో మిగిలిన కొద్దిపాటి రూ.2,226 కోట్లను మాత్రమే పెట్టుబడి వ్యయానికి వెచ్చించాల్సి వచ్చిందని నివేదికలో పేర్కొన్నారు.

ఆదాయ వ్యయం వివరాలు (రూ.కోట్లలో)

రంగం	నిధులు
మొత్తం ఆదాయం	87,880
పన్నులు, ఇతర ద్వారా	44,822
రుణాల ద్వారా	43,058
మొత్తం వ్యయం	87,282
రెవెన్యూ వ్యయం	85,056
పెట్టుబడి వ్యయం	2,226

ఉద్యోగులు సంయమనం పాటించాలి

- ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద నష్టాల అంచనాలు వేసేటప్పుడు బాధితుల పట్ల ఉద్యోగులు ఓర్పు, సహనం, సంయమనంతో వ్యవహరించాలని, ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు చేయవద్దని ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రామిశెట్టి వెంకట రాజేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఎటువంటి విపత్తు సంభవించినా ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా రెవెన్యూశాఖ వ్యవహరిస్తోందని, నష్టం అంచనాలు వేసేందుకు 1,864 మంది రెవెన్యూ సిబ్బంది విజయవాడకు వచ్చారని తెలిపారు. ఎన్యూమరేషన్ విధులకు అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి ఉద్యోగులు వచ్చారన్నారు.

రెవెన్యూశాఖ మంత్రి ఒఎస్‌డిగా సుబ్బారావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఒఎస్‌డిగా బి సుబ్బారావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ హోదాలో ఉద్యోగ విరమణ తీసుకున్నారు. ఉద్యోగ నిర్వహణలో గతంలో ఆయన చేసిన సేవలకు అనేక దఫాలు గవర్నరు, ముఖ్యమంత్రి నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

నేటి నుంచి డిగ్రీ మూడోదశ అడ్మిషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిగ్రీ మూడోదశ అడ్మిషన్ల ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 10, 11 తేదీల్లో, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ 11, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆప్షన్ల ఎంపిక 14వ తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆప్షన్లు మార్చుకునే అవకాశం ఈ నెల 15న ఉంటుందని తెలిపారు. సీట్ల కేటాయింపు 18న ఉంటుందని వివరించారు. ఈ నెల 21వ తేదీలోపు విద్యార్థులు కళాశాలల్లో చేరాలని వెల్లడించారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం 26-09-2024న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 26-09-2024న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లేరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 25-09-2024, సా.5గం.ల లోపు సమర్పించాలి.
క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

<table>
<tr><th>క్ర సం</th><th>లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ</th><th>రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు</th><th>డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం</th><th>రిజర్వ్ మొత్తం</th><th>బయానా మొత్తం</th><th>స్వాధీనతా విధానం</th></tr>
<tr><td>7.</td><td>10514991 & 10687761</td><td>శ్రీ. పడాల గోపి, శ్రీమతి. పడాల అనురాధ, వర్ధన్ కిరాణ</td><td>ఒప్పందం నం.10687761 క్రింద మీ ద్వారా చెల్లించవల్సిన మరియు బకాయి మొత్తం రూ.2,06,518/- మరియు ఒప్పందం నం.10514991 క్రింద మీ ద్వారా చెల్లించవల్సిన మరియు బకాయి మొత్తం రూ.13,95,487/- మొత్తం రూ.16,02,005/- మరియు 31-01-2022</td><td>రూ. 7,50,000/- (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)</td><td>రూ. 75,000/- (డెభై ఐదు వేల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ: మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ అంశం నం.1 : కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.758/2 సైట్ కొలత 2200 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : బి.భాస్కర్ రెడ్డి ఆస్తి మరియు రోడ్డు, దక్షిణం : జెట్టి సాయిబాబా ఆస్తి, పడమర : సిహెచ్.వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం : వై.వెంకట్ రెడ్డి మరియు ఇతరుల ఆస్తి. ఈ సరిహద్దుల రెసిడెన్షియల్ సైట్ పరిధి 2200 చ.గ.లు. లేదా 1839.48 చ.మీ.లు. ఆ బ్లాక్ నం.1 నిర్మాణంలో 1200 చ.గ.లు. లేదా 1003.32 చ.మీ.లు. బయట ఆ పేర్కొనబడని వాటా పరిధి 25 చ.గ.లు. లేదా 20.90 చ.మీ.లు. ఉమ్మడి సైట్.
అంశం-2 : పైన పేర్కొన్న అంశం నం.1లో "మహేశ్వరి టవర్స్" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్టుమెంట్ల లోని బ్లాక్ నం.1, 3వ అంతస్తు, ఫ్లాట్ నం.టిఎఫ్-జి బేరింగ్ మూల్యాంకనం నం.3327, డో.నం.14-175/4జి, ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నం.టిఎఫ్-హెచ్, ఉత్తరం : కామన్ కారిడార్. పై సరిహద్దుల మధ్య 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.టిఎఫ్-జి కొలత 680 చ.అ.లు. ప్లింత్ ఏరియా, 20 చ.అ.లు. కామన్ ఏరియా, 100 చ.అ.లు. కార్ పార్కింగ్ తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిపి ఉమ్మడి హక్కులు కామన్ ఏరియాలు మరియు సౌకర్యాలతో దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.</td></tr>
<tr><td>9</td><td>10556840</td><td>శ్రీ.బండి శ్రీనివాస్, శ్రీమతి. బండి సాయిలక్ష్మి</td><td>రూ.9,41,379/- (తొమ్మిది లక్షల నలభై ఒక్క వేల మూడు వందల డెభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 12.12.2022</td><td>రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే)</td><td>రూ.60,000/- (అరవై వేల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : నందిగామ ఎస్ఆర్ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పల గ్రామంలో శ్రీ.బండి శ్రీనివాస్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1991/2019 ప్లాట్ నం.27, ఎపిసిఆర్‌డిఎ ఎల్.పి.నం.28/2016, మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 150 చ.గ.లు., ఆర్‌సి.నం.225/4, 225/5 మరియు క్రింది విధమైన సరిహద్దులు : తూర్పు : 40-00 అ.లు. వెడల్పు రోడ్డు 30-0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.26 సరిహద్దు 45-0 అ.లు., పడమర : ఇతరుల స్థలం 30-0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.28 సరిహద్దు 45-0 అ.లు. ఈ సరిహద్దుల ఓపెన్ స్థలం పరిధి 150-0 చ.గ.లు. లేదా 125-419 చ.మీ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.</td></tr>
<tr><td>10</td><td>10605834</td><td>శ్రీ.చిగురుపాటి శ్రీనివాసరావు, శ్రీమతి. చిగురుపాటి శ్రీ భాగ్యలక్ష్మి</td><td>Rs. 10,18,623/- ---------------- 12-08-2023</td><td>రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే)</td><td>రూ.60,000/- (అరవై వేల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, నందిగామ ఎస్ఆర్ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పల గ్రామం వద్ద శ్రీ.సి.శ్రీనివాసరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.3356/2019 ప్లాట్ నం.23 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.225/4, 225/5, ఎల్.పి.నం.28/2016 విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు : తూర్పు : 40-00 అ.లు. వెడల్పు రోడ్డు 30-0 అ.లు., పడమర : రావూరి విశ్వనాథం మరియు ఇతరుల స్థలం 30-0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.24 సరిహద్దు 45-0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.22 సరిహద్దు 45-0 అ.లు.</td></tr>
<tr><td>11</td><td>TCHHL08 03000100 084395</td><td>శ్రీ.మోదేంటి దుర్గా ప్రసాద్, శ్రీమతి. మొందేటి రూపవతి</td><td>రూ.29,16,115/- (ఇరవై తొమ్మిది లక్షల పదహారు వేల ఒక వందా పదిహేను రూపాయలు మాత్రమే) మరియు 15.11.2022</td><td>రూ.20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)</td><td>రూ.2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయతీ ఏరియా, అంబాపురం గ్రామం వద్ద ఉన్న శ్రీ.మందేటి దుర్గాప్రసాద్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.2029/2017 ఆర్.ఎస్.నం.99/4 మరియు 99/5ఎ, ఆర్.ఎల్.పి.నం.361/2010/విజెఎ, ప్లాట్ నం.61, డో.నం.1-9 వద్ద మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ "లక్ష్మీ శ్రీనివాస టవర్స్" రెండవ అంతస్తులోని తూర్పు వైపు ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 తో కలిపి ఉమ్మడి పరిధి 36.0 చ.గ.లు. బయట మొత్తం పరిధి 206.0 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : స్థలం సరిహద్దులు : తూర్పు : డి.రాజగోపాలరాజు మొదలైనవారి ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్తి- 34.0 అ.లు., దక్షిణం : పి.వర ప్రసాదమ్మ ప్లాట్ నం.60-54.6 అ.లు., పడమర : 33.0 అ.లు. వెడల్పు రోడ్డు- 34.0 అ.లు., ఉత్తరం : పి.నరేంద్రబాబు ప్లాట్ నం.62- 54.6 అ.లు. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్ మరియు మెట్లకేస్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.</td></tr>
<tr><td>12.</td><td>10229198</td><td>శ్రీ.కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత), శ్రీమతి. కొలగాని వీరరాగమ్మ</td><td>Rs.12,70,441/- & 16.11.2021</td><td>రూ.5,45,000/- (ఐదు లక్షల నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే)</td><td>రూ.54,500/- (యాభై నాలుగు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయిగూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామంలో ఉన్న ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1, ఎపిసిఆర్‌డిఎ విజయవాడ ద్వారా ఆమోదించబడిన లే అవుట్ వైడ్ ఎల్.పి.నం.53/2016, ప్లాట్ నం.207 లే అవుట్ ప్లాన్ కొలత 248.75 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : ప్లాట్ నం.208, దక్షిణం : ప్లాట్ నం.206, పడమర : 40-0 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఇతరుల ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల ఖాళీ సైట్ పరిధిలో 248.75 చ.గ.లు. లేదా 207.97 చ.మీ.లు.తో పాటు దానిపై సౌలభ్యాలు మరియు అనుబంధ హక్కులు.</td></tr>
<tr><td>13.</td><td>10124413</td><td>శ్రీ.ఎస్.కోటేశ్వరరావు, శ్రీమతి. ఎస్.పుష్పలత</td><td>రూ.20,72,293/- (ఇరవై లక్షల డెభై రెండు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) మరియు 12.10.2022</td><td>రూ.17,00,000/- (పదిహేడు లక్షల రూపాయలు మాత్రమే)</td><td>రూ.1,70,000/- (ఒక లక్షా డెభై వేల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ పరిధిలోని వాత్సవాయి మండలం, భీమవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో శ్రీ.శంకబత్తుల కోటేశ్వరరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.12939/2017 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.327/1బి, 2, 3, 328/1(పి), 2ఎ1, 2ఎ2, 2బి మరియు 330/2ఎ(పి) మరియు 327/2 లో విస్తీర్ణం 516 చ.గ.లు. ఎ.లు. 2.00 సెంట్లు. డి.టి.సి.పి. లే అవుట్ నం.3217/138/2015/ఆర్3 ఆమోదం ప్రకారం ప్లాట్ నం.115, తేది : 02.04.2015న ఆర్.సి.నం.సిఎఫ్‌జి5-10/2013 రిఫరెన్స్ క్రింద టిఎల్‌పి.నం.141/2015/ఆర్. హద్దులు : తూర్పు : 33-0 అ.లు. వెడల్పు రోడ్డు 99-0 అ.లు., పడమర : ప్లాట్ నం.లు.138,137,136లో ఆస్తి 99-0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.128 లో ఆస్తి 47-0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.124లో ఆస్తి 47-0 అ.లు.</td></tr>
<tr><td>14</td><td>10421835</td><td>శ్రీ.వరద కోటేశ్వరరావు, శ్రీమతి. వరద లోక కళ్యాణి</td><td>రూ.9,83,782/- (తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు 15.11.2022</td><td>రూ.6,85,000/- (ఆరు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే)</td><td>రూ.68,500/- (అరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ, జగ్గయ్యపేట మండలం, షేర్ ఎమ్‌డి పేట, రవికంపాడు శివారు లో ప్లాట్ నం.31, ఎల్.పి.నం.49/2016/విజెఎ, "సిద్ధార్థ టౌన్‌షిప్" సర్వే నం.56లో శ్రీ.వరద కోటేశ్వరరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5689/2018 సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం ఎ.లు. 11.50 సెంట్లు. మరియు క్రింది విధమైన సరిహద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు 36 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.30లో స్థలం 50 అ.లు., పడమర : ప్లాట్ నం.55లో స్థలం 36 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.32లో స్థలం 50 అ.లు. పై సరిహద్దుల ఓపెన్ ప్లాట్ పరిధిలో 200 చ.గ.లు.</td></tr>
<tr><td>15</td><td>9870408</td><td>వెంకటేశ్వరరావు మొండూరు, మొండ్రు సునీత</td><td>రూ.13,39,605/- (పదమూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఐదు రూపాయలు మాత్రమే) మరియు 05.02.2024</td><td>రూ.12,50,000/- (పన్నెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)</td><td>రూ.1,25,000/- (ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)</td><td>భౌతికం</td></tr>
<tr><td colspan="7">స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ మండలం మరియు గుడివాడ మున్సిపల్ ఏరియా, నాగవరప్పాడు గ్రామం వద్ద శ్రీ.మొండ్రు సునీత పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.896/2017 సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.193/2లో విస్తీర్ణం 145.2 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు : నిర్మల కుమారికి చెందిన సైట్ 42.6 చ.అ.లు., దక్షిణం : అరికిపాటి యేసుమ్మకు చెందిన సైట్ మరియు ఇల్లు 29.6 చ.అ.లు., పడమర : మున్సిపల్ రోడ్డు 45.0 అ.లు., ఉత్తరం : మలిరెడ్డి విజయ రామిరెడ్డి మరియు నాయుడుకు చెందిన సైట్ 30.0 చ.అ.లు. ఈ సరిహద్దుల ఖాళీ సైట్ పరిధి 145.2 చ.గ.లు. 121.40 చ.మీ.లు.</td></tr>
</table>

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'ఆధీకృత అధికారికి టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.
ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:
నోట్: ఇ-వేలం 26-09-2024న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా జరుగుతుంది.
నియమాలు మరియు నిబంధనలు:
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లి ఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయలు) 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. **5)** అధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **6)** రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకమును వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **7)** ఆస్తి యొక్క తనిఖీ **18-09-2024న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** చేపట్టవచ్చును. **8)** కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటి ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది. **9)** పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను. **10)** పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది. **11)** ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లెయింలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు. **12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్., చిరునామా : సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, ప్లాట్ నం.68, సెక్టార్-44, గురుగావ్, హర్యాణ-122003, మొబైల్ : 8866682937 మరియు ఫోన్ : 7291981124 /1125 /1126 ఇ మెయిల్ ఐడి : gujarat@c1india.com / support@bankeauctions.com ద్వారా లేదా మనిష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి: Manish.bansal@tatacapital.com ని సంప్రదించవచ్చు.** ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి. **13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది. **14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ http://surl.li/qvlwie లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు. 15.** దయచేసి https://www.tatacapital.com/property-disposal.html లింక్‌ని కూడా సందర్శించండి.
దయచేసి గమనించండి- టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 10.09.2024
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

కేంద్రం మీనమేషాలు

ఆంధ్రప్రదేశ్‌లో వరదలొచ్చి అపార నష్టం వాటిల్లి పది రోజులవుతున్నా సహాయం విషయంలో కేంద్ర ప్రభుత్వం లవలేశమాత్రమైనా అందించకపోవడం దారుణం. ఎక్కడెక్కడి వారు వరద బాధితుల అవస్థలపై చలించి తోచిన సహాయం చేస్తుండగా కేంద్రం మీనమేషాలు లెక్కించడం దాని అమానవీయతను తెలుపుతుంది. బెజవాడ, పరిసర ప్రాంతాల్లో సృష్టించిన జల విలయం గతంలో ఎన్నడూ చూడని వైపరీత్యమని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి రోజే జాతీయ విపత్తుగా ప్రకటించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వరదల పరిశీలనకు వచ్చానన్న వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఊహించని విపత్తు అని అన్నారు. వరద ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి నేతృత్వంలోని బృందం విపత్కర పరిస్థితులను పైకి తెలియజేస్తామని హామీ ఇచ్చి వెళ్లింది. అంతకు ముందు ప్రధాని మోడీ సి.ఎం కు ఫోన్ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.6,880 కోట్ల తక్షణ సాయం అందించాలని శనివారం కేంద్రానికి మధ్యంతర నివేదిక పంపించింది. ఎన్యూమరేషన్ పూర్తయితే వాస్తవ నష్టం బయట పడుతుంది. నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. త్వరలో మరో కేంద్ర బృందం రాష్ట్రానికి వస్తుందంటున్నారు. ఇంతా చేసి, వరదలతో అతలాకుతలమైన ఎ.పి కి చిల్లుగవ్వ కూడా విదిల్చని కేంద్ర ప్రభుత్వానిది కర్కశం కాక మరేంటి?

పదేళ్లల్లో ఎప్పుడు విపత్తులొచ్చినా కేంద్రం స్పందన నామమాత్రంగానే ఉంటోందన్నది అనుభవం. హుదూద్ ప్రచండ తుపాన్ సమయంలో తక్షణ సాయంగా ప్రధాని మోడీ రూ.వెయ్యి కోట్లు ప్రకటించారు. ఆ మొత్తంలో సగం కూడా రాలేదు. సర్దుబాట్లతో సరిపెట్టారు. రెగ్యులర్‌గా, ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల మేరకు ఇచ్చే స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్.డి.ఆర్.ఎఫ్) నిధులు తప్ప కేంద్రం ప్రత్యేకంగా ఇచ్చే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్.డి.ఆర్.ఎఫ్) నిధులు ఇచ్చింది బహు స్వల్పం. ఎస్.డి.ఆర్.ఎఫ్‌లో రాష్ట్ర వాటా కూడా ఉంటుంది. రాష్ట్రానికి అడ్వాన్స్‌గా ఇవ్వడం, వాటిని తిరిగి జమ వేసుకోవడం ఇదే తంతు. ప్రస్తుత వరదలపై కేంద్ర బృందాలొచ్చి సహాయానికి సిఫారసు చేశాక ఎప్పటికి నిధులిస్తారో ఎంతిస్తారో తెలీదు. ఇదేనా ఆపన్నులను ఆదుకునే పద్ధతి? కేంద్రం ఆమోదిస్తేనే రైతుల, చిరు వ్యాపారుల బ్యాంక్ రుణాలు రీషెడ్యూల్ అవుతాయి. తక్షణ చెల్లింపుల ఒత్తిడి తగ్గుతుంది. బెజవాడలో ప్రజల వ్యక్తిగత వాహనాలు, ఆటోలు, కార్లు వరదకు పనికిరాకుండా పోయాయి. ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి కొంతైనా సాయం అందేలా చూస్తామంటున్నారు సి.ఎం. అందుకు కేంద్రం సహకరించాల్సి ఉంది.

మోడీ సంకీర్ణ ప్రభుత్వంలో టిడిపి, జనసేన భాగస్వాములైనందున పై నుంచి విరివిగా విపత్తు నిధులొస్తాయనే ఆశలకు తగ్గట్లు కేంద్ర సర్కారు వ్యవహారం లేదు. ఎ.పి., తెలంగాణలకు కేంద్ర సాయం విడుదలైందని ప్రసార మాధ్యమాల్లో లీకులివ్వగా, అదేమీ లేదని స్వయంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. సి.ఎం చంద్రబాబు సైతం తామింకా నివేదికే పంపలేదన్నారు. కేంద్రం చేస్తున్న ఇటువంటి అసత్య ప్రచారం విపత్తు బాధితులను పరిహసించడమే. వరద బాధితులకు సహాయం చేసే విషయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తమ చేతులు కట్టిపడేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా కేంద్రం తక్షణ నిధులివ్వకపోవడం అమానుషం. రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే విషయంలో చంద్రబాబు మెతక వైఖరి రాష్ట్ర ప్రయోజనాలకు, విపత్తు బాధితులకు నష్టం. జాతీయ విపత్తుగా అభిప్రాయపడటం మినహా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ మేరకు కేంద్రానికి అధికారికంగా లేఖ రాయకపోవడం కూటమి ప్రభుత్వ తటపటాయింపును తెలుపుతోంది. అనూహ్య వరదలతో కకావికలమైన లక్షల మంది జన జీవన పునరుద్ధరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొదటి ప్రాథమ్యం కావాలి. కేంద్రం తక్షణం రాష్ట్రానికి నిధులివ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి నిధులు సాధించాలి.

మహనీయుని మాట

హింస ప్రతిహింసకు దారితీస్తుంది.
అందుచేత పరమత సహనం కావాలి.
మతాన్ని అనుసరించడం,
అనుసరించక పోవడం
ప్రజల ఇష్టాయిష్టాలకు
వదిలి వేయాలి.
- పీరీ బాయల్,
ఫ్రెంచి తత్వవేత్త, రచయిత.

పశ్చిమ దేశాలలో ప్రజాస్వామ్యపు వికృత రూపం

ప్రజా ప్రపంచం

రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో పశ్చిమ సంపన్న దేశాలలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ ఏనాడూ చూడనంత వికృత స్థాయికి ప్రస్తుతం దిగజారిపోయింది. ఓటర్ల అభీష్టానికి అనుగుణంగా ఉండే విధానాలను అనుసరించడమే ప్రజాస్వామ్యం అని భావిస్తాం. ఐతే, ప్రభుత్వాలు ఓటర్లను ముందుగా అడిగి వారి అభీష్టాలేమిటో తెలుసుకుని ఆ తర్వాత విధానాలను రూపొందించడం అనేది ఎక్కడా జరగదు. బూర్జువా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు పాలక వర్గాల ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలను రూపొందిస్తాయి. ఆ తర్వాత తమ ప్రచార యంత్రాంగం ద్వారా ఆ విధానాలు చాలా మంచివి అని ప్రజలను ఒప్పిస్తాయి. ఆ విధంగా తాము అనుసరించే విధానాలకు ప్రజానుకూలతను పొందడానికి ప్రయత్నిస్తాయి. అంటే, పాలక వర్గాలకు అనుకూలంగా ఉండే విధానాలను అనుసరిస్తూనే వాటిని ప్రజలు అంగీకరించేలా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి.



ప్రభాత్ పట్నాయక్

కాని ఇప్పుడు పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాల్లో జరుగుతున్నది వేరు. పాలకుల ప్రచారం ఎంతగా ఊదరగొట్టినా, అక్కడ ప్రజలు పాలక వర్గాలు అనుసరిస్తున్న విధానాలకు పూర్తి భిన్నంగా ఉండే విధానాలను కోరుతున్నారు. ఐనా, పాలకులు మాత్రం తమకు అనుకూలంగా ఉండే విధానాలను మాత్రమే అమలు చేస్తున్నారు. అనేక రకాల రాజకీయ పార్టీలను తమ విధానాలకు అనుకూలంగా ఉండేట్లు చేసి మెజారిటీ ప్రజానీకం వ్యతిరేకిస్తున్నా పట్టించుకోకుండా తమ విధానాలనే అమలు చేస్తున్నారు. ఆ విధంగా, ప్రస్తుత పరిస్థితిలో అక్కడ రెండు లక్షణాలు మనకు గోచరిస్తున్నాయి. మొదటిది: అత్యధిక రాజకీయ పార్టీలలో విధానాల పట్ల ఒక విశాల ఐక్యత. రెండవది: ఈ పార్టీలన్నీ ఆమోదించే విధానాలకి, ప్రజానీకం కోరుకుంటున్నదానికి ఏ మాత్రమూ పొంతన లేకపోవడం. బూర్జువా ప్రజాస్వామ్యంలో గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితి ఏర్పడలేదు. పోనీ ఆ విధానాలేమైనా చిన్న చిన్న అంశాలకో, అంతగా ప్రాధాన్యత లేని అంశాలకో సంబంధించినవేమో అని అనుకుందామంటే అదీ కాదు. అత్యంత ముఖ్యమైన యుద్ధం, శాంతి వంటి అంశాలకు సంబంధించినవి.

అమెరికానే తీసుకోండి. అక్కడ ప్రజల్లో మెజారిటీ ఇజ్రాయిల్ పాలస్తీనాపై యుద్ధం పేరుతో సాగిస్తున్న మానవ హననాన్ని తీవ్రంగా ఏవగించుకుంటున్నారని అన్ని ప్రజాభిప్రాయ సర్వేలూ వెల్లడిస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను వెంటనే నిలుపుచేసి, అమెరికా ఆ యుద్ధాన్ని కొనసాగన్వికుండా చర్యలు తీసుకోవాలని మెజారిటీ అమెరికన్లు బలంగా కోరుతున్నారు. కాని అమెరికన్ ప్రభుత్వం మాత్రం ఇందుకు పూర్తి వ్యతిరేక దిశలో నడుస్తోంది. ఈ యుద్ధం మొత్తం గల్ఫ్ దేశాలన్నింటికీ విస్తరించే ప్రమాదం దాపురిస్తున్నా పట్టించుకోకుండా దాన్ని మరింత ఎగదోస్తోంది.

ఇప్పుడు పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాల్లో జరుగుతున్నది వేరు. పాలకుల ప్రచారం ఎంతగా ఊదరగొట్టినా, అక్కడ ప్రజలు పాలక వర్గాలు అనుసరిస్తున్న విధానాలకు పూర్తి భిన్నంగా ఉండే విధానాలను కోరుతున్నారు. అయినా, పాలకులు మాత్రం తమకు అనుకూలంగా ఉండే విధానాలను మాత్రమే అమలు చేస్తున్నారు. అనేక రకాల రాజకీయ పార్టీలను తమ విధానాలకు అనుకూలంగా ఉండేట్లు చేసి మెజారిటీ ప్రజానీకం వ్యతిరేకిస్తున్నా పట్టించుకోకుండా తమ విధానాలనే అమలు చేస్తున్నారు.

ఉక్రెయిన్ యుద్ధం విషయంలో కూడా అమెరికన్ ప్రజల అభిప్రాయం యుద్ధం కొనసాగడానికి అనుకూలంగా లేదు. ఆ యుద్ధాన్ని నిలుపుచేసి, సంప్రదింపుల ద్వారా శాంతి నెలకొల్పేందుకు పూనుకోవాలని వారు కోరుతున్నారు. కాని అటువంటి శాంతియుత ఒప్పందం కుదిరేందుకు ఉన్న అన్ని అవకాశాలనూ అమెరికన్ ప్రభుత్వం, (బ్రిటన్‌తో జట్టు కట్టి) చెడగొట్టింది. రష్యాకు, ఉక్రెయిన్‌కు నడుమ గతంలో మిన్స్క్‌లో కుదిరిన ఒప్పందాలేవీ తమకు ఆమోదయోగ్యం కాదని అప్పటి బ్రిటిష్ ప్రధాని బోరిస్ జాన్సన్ ద్వారా ఉక్రెయిన్‌కు సందేశం పంపి యుద్ధం మొదలవడానికి దారి తీసింది అమెరికాయే. ఇప్పుడు కూడా పుతిన్ శాంతి స్థాపనకు దోహదం చేసే కొన్ని ప్రతిపాదనలు చేసినప్పుడు వాటిని తోసిరాజని, కుర్స్క్ ప్రాంతం మీద దాడికి పూనుకునేలా ఉక్రెయిన్‌ను ఎగదోసి శాంతి స్థాపనకు గల అవకాశాలను చెడగొట్టింది అమెరికాయే.

ఇక్కడ మనం గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఒకటుంది. అమెరికాలోని మెజారిటీ ప్రజలు శాంతిని కోరుతున్నా, ఉక్రెయిన్ పాల్పడుతున్న దుందుడుకు చర్యలు అణుయుద్ధం జరిగే దిశగా పరిస్థితులను దిగజార్చుతున్నాయని ఆందోళన చెందుతున్నా, అమెరికా లోని ప్రధాన రాజకీయ పార్టీలు రెండూ, అటు రిపబ్లికన్లు, ఇటు డెమాక్రాట్లు నెతాన్యాహుకు, జెలెన్‌స్కీ కి ఆయుధాలను సరఫరా చేసే విషయంలో ఏకాభిప్రాయంతోటే ఉన్నాయి.

ఈ విధంగా మెజారిటీ ప్రజలు కోరుతున్నదానికి (వారిని పాలకులు ఎంతగా ప్రచారార్భాటంతో ముంచెత్తినప్పటికీ), పూర్తి భిన్నంగా అక్కడ పాలక పార్టీల ఆచరణ ఉండడం మనకి అన్ని పశ్చిమ సంపన్న దేశాలలోనూ కనిపిస్తుంది. కాని తక్కిన దేశాలలో కన్నా ఈ తేడా మనకు జర్మనీలో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. తక్కిన ఏ పశ్చిమ సంపన్న దేశాన్నీ ఇబ్బంది పెట్టనంత ఎక్కువగా ఉక్రెయిన్ యుద్ధం జర్మనీని ఇబ్బందులలో పడేసింది. తన ఇంధన అవసరాలకు పూర్తిగా రష్యా నుండి సరఫరా అయే సహజ వాయువు మీద జర్మనీ ఆధారపడి వుంది. యుద్ధాన్ని కారణంగా చూపి రష్యా మీద విధించిన ఆంక్షల ఫలితంగా ఆ సహజ వాయువుకు జర్మనీలో కొరత ఏర్పడింది. దానికి బదులుగా అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న సహజ వాయువు బాగా ఖరీదు ఎక్కువ కావడంతో జర్మనీలో ఇంధన ధరలు విపరీతంగా పెరిగిపోయి అక్కడి కార్మికుల బతుకులను దెబ్బ తీస్తున్నాయి. అందుచేత తక్షణమే ఉక్రెయిన్-రష్యా నడుమ సాగుతున్న యుద్ధాన్ని నిలుపుచేయాలని ఆ కార్మికులు బలంగా కోరుతున్నారు. కాని, ఇటు జర్మనీలో అధికారంలో ఉన్న కూటమి (ఇందులో సోషల్ డెమాక్రాట్లు, ఫ్రీ డెమాక్రాట్లు, గ్రీన్స్ పార్టీ ఉన్నాయి) గాని, అటు ప్రతిపక్షంలో ఉన్న కూటమి (ఇందులో క్రిస్టియన్ డెమాక్రాట్లు, క్రిస్టియన్ సోషలిస్టులు ఉన్నారు) గాని శాంతియుత పరిష్కారం సాధించే విషయంలో ఏ పాటి శ్రద్ధనూ కనపరచడం లేదు. పైగా రష్యన్ సైన్యాలు జర్మనీ మీదకు మోహరించి వున్నాయని, ఎప్పుడైనా వచ్చి మీద పడవచ్చునని జర్మన్ ప్రజల్లో భయాందోళనలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి రష్యా సరిహద్దుల మీద లిథువానియా దగ్గర జర్మనీ సైన్యాలే మోహరించి వున్నాయి!

ఎలాగైనా యుద్ధానికి ముగింపు పలకాలన్న ఆతృతతో ఉన్న జర్మన్ కార్మికులు ఇప్పుడు నయా ఫాసిస్టు పార్టీ అయిన ఎఎఫ్‌డి కి అనుకూలంగా మారుతున్నారు. ఆ పార్టీ తాను యుద్ధానికి వ్యతిరేకమని ప్రస్తుతానికి అంటోంది. కాని ఒకసారి అధికారానికి గనుక సమీపంగా వస్తే అది తన హామీలను గాలికొదిలేస్తుందని అందరికీ తెలుసు. ఆ పార్టీతోబాటు జర్మన్ కార్మికులు సహ్రా వేజెన్‌నెక్ట్ నాయకత్వం లోని నయా లెఫ్ట్ పార్టీ వైపు కూడా మొగ్గు చూపుతున్నారు. ఈ పార్టీ తన మాతృ సంస్థ డై లింక్ అనే లెఫ్ట్ పార్టీ నుండి చీలిపోయింది. యుద్ధం విషయంలో తలెత్తిన భేదాభిప్రాయం కారణంగానే ఆ చీలిక ఏర్పడింది.

గాజాలో కొనసాగుతున్న మారణ కాండ విషయంలో కూడా జర్మనీలో ఇదే పరిస్థితి ఉంది. ప్రజానీకం అందరూ ఇజ్రాయిల్ దురాగతాన్ని వ్యతిరేకిస్తుంటే, జర్మన్ ప్రభుత్వం మాత్రం ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా జరిగే ప్రదర్శనలను, సభలను నిషేధించింది. అటువంటి కార్యకలాపాలు యూదు వ్యతిరేకతను వ్యక్తం చేస్తాయనే సాకుతో ఆ నిషేధాలను అమలు చేస్తోంది. యానిస్ వరూఫకిస్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మేధావులు వక్తలుగా హాజరవుతున్న ఒక సదస్సును జర్మన్ ప్రభుత్వం భగ్నం చేసింది. ఇజ్రాయిల్ దురాగతాలను ఖండించే కార్యక్రమాలను అడ్డుకోడానికి "యూదు వ్యతిరేకత" అనే సాకును చూపించడం ఇప్పుడు అన్ని పశ్చిమ సంపన్న దేశాలకూ మామూలైపోయింది. బ్రిటన్ లో ఒకప్పుడు లేబర్ పార్టీ నాయకుడుగా ఉన్న జెరెమీ కోర్బిన్‌ను ఆ పార్టీ నుండి బైటకు వెళ్ళగొట్టడానికి కూడా అతగాడు "యూదు వ్యతిరేకత"ను రెచ్చగొడుతున్నాడనే సాకునే చూపించారు. నిజానికి అతడు బాధిత పాలస్తీనా ప్రజానీకానికి అండగా నిలబడ్డాడు. అమెరికాలో వివిధ యూనివర్సిటీల క్యాంపస్‌లలో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా విస్తృతంగా చెలరేగుతున్న నిరసనలను అణచివేయడానికి కూడా ఈ "యూదు వ్యతిరేకత"నే సాకుగా చూపిస్తున్నారు.

ఈ విధంగా ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి వ్యవహరించడం అనేది తేలికగా జరగాలంటే యుద్ధం, శాంతి వంటి ప్రధాన సమస్యలకు రాజకీయ చర్చలలో చోటు లేకుండా చేయడం ఒక మార్గంగా పాలక పార్టీలు ఎంచుకున్నాయి. త్వరలో అమెరికాలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇటు కమలా హారిస్, అటు డొనాల్డ్ ట్రంప్, ఇద్దరూ ఇజ్రాయిల్ కు ఆయుధాల సరఫరాకు అనుకూలమే. అందుచేత అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జరిగే చర్చల్లో గాని, ప్రచారంలో గాని యుద్ధం, శాంతి వంటి ప్రధానమైన అంశం అసలు ఎక్కడా కనిపించదు. వారిద్దరికీ అంగీకారం కుదరని ఇతర, అప్రధాన అంశాల మీద చర్చ, వాదప్రతివాదాలు నడుస్తాయి కాని ప్రజలందరినీ కలవర పరుస్తున్న ముఖ్యమైన సమస్య మాత్రం ఎక్కడా కనిపించదు.

ఇజ్రాయిల్ దూకుడుకు అమెరికన్ రాజకీయ పార్టీల నుండి ఇంత మద్దతు లభించడానికి ఒక కారణం ఆ పార్టీలకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి ఉదారంగా విరాళాలు లభించడమే. ఆగస్టు 21న డెల్ఫీ ఇనీషియేటివ్ అనే పత్రిక వెల్లడించిన ప్రకారం, ఇటీవల బ్రిటన్‌లో జరిగిన ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టిన కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోని సగం మందికి పైగా మంత్రులకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి భారీగా విరాళాలు ముట్టాయి. ఆ సహాయంతోటే వారు అధికారంలోకి రాగలిగారు. అదే పత్రిక, అదే రోజున వెల్లడించిన మరొక అంశంల ఏమంటే బ్రిటిష్ పార్లమెంట్‌లో ఉన్న కన్సర్వేటివ్ పార్టీ (ప్రతిపక్షం)లోని ఎంపీ లలో మూడో వంతుకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి విరాళాలు అందాయి. అంటే ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి ఇటు పాలక పక్షానికి, అటు ప్రతిపక్షానికి కూడా విరాళాలు అందుతున్నాయి! అందుచేతనే ఇరుపక్షాలూ ఇజ్రాయిల్‌ను సమర్థిస్తున్నాయి.

ఇంకొక పక్క పాలస్తీనాను సమర్థించేవారి గతి ఏమౌతుందో తెలియడానికి రెండు ఉదాహరణలు ఉన్నాయి. అమెరికన్ పార్లమెంటులో (అమెరికన్ కాంగ్రెస్) సభ్యులుగా ఉన్న జమాల్ బౌమన్, కోరీ బుష్ అనే ఇద్దరు నల్లజాతి ప్రతినిధులు పాలస్తీనాకు అనుకూలంగా వైఖరి అవలంబించి ఇజ్రాయిల్ దురాగతాలను తీవ్రంగా విమర్శించారు. ఇద్దరూ అభ్యుదయవాదులే. ఇజ్రాయిల్‌కు అనుకూలంగా వ్యవహరించే ఒక సంస్థ ఎ.ఐ.పి.ఎ.సి (అమెరికన్-ఇజ్రాయిల్ పబ్లిక్ అఫైర్స్ కమిటీ) జోక్యం చేసుకుని కోట్ల డాలర్లను కుమ్మరించి వారిద్దరినీ ఎన్నికలలో ఓడించేందుకు ప్రయత్నించింది. బౌమన్‌ని ఓడించడం కోసం ఒక కోటి డెబ్భై లక్షల డాలర్లు, కోరీ బుష్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనలకు 90 లక్షల డాలర్లు ఈ సంస్థ ఖర్చు చేసినట్టు ఆగస్టు 31న డెల్ఫీ ఇనీషియేటివ్ పత్రిక బైటపెట్టింది. ఐతే కోరీ బుష్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనలలో గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాగతాల గురించి నేరుగా ప్రస్తావించలేదు. దాంతో వారి ప్రయత్నం ఫలించలేదు. ఈ వివరాలన్నీ చూస్తే పశ్చిమ సంపన్న దేశాల ప్రభుత్వాలు, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాభిమతానికి వ్యతిరేకంగా యుద్ధం, శాంతి వంటి ప్రధాన అంశాలమీద సైతం వ్యవహరించగలుగుతున్నాయి అన్నది స్పష్టం అవుతోంది. దాని వెనుక కొన్ని లాబీల, స్వప్రయోజనపరుల భారీ విరాళాలు ఉన్నాయి.

గతంలో పాలక వర్గాలు ప్రచారం ద్వారా ప్రజల్లో తలెత్తే ప్రతికూలతను తారుమారు చేసే ఎత్తుగడలను అనుసరించాయి. కాని, ఇప్పుడు ఆ మాదిరి ప్రచారం ప్రజాభిప్రాయాన్ని మార్చలేకపోతున్నది. కాని రాజకీయ వ్యవస్థలను ధనబలంతో తనకు అనుకూలంగా మార్చుకోగలుగుతున్నది. ఇది ప్రజాస్వామ్యాన్ని నీరుగార్చే ప్రక్రియలో ఒక కొత్త దశ. రాజకీయ వ్యవస్థలు నైతికంగా పతనమౌతున్న ధోరణి ఈ దశలో కనిపిస్తున్నది. ఇటువంటి నైతిక పతనం ఫాసిజం బలపడడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం పశ్చిమ సంపన్న దేశాలలో ఫాసిజం వాస్తవంగా అధికారంలోకి రాకపోయినప్పటికీ, ఆ దేశాలలో ఇప్పటికే ప్రజల అధికారాలను గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా హరించడం జరుగుతోంది.

(స్వేచ్ఛానుసరణ)

వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

నివాళి

వంగి వంగి దండాలు పెట్టే రోజుల్లో సివంగిలా గర్జించింది. ఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోక ముడిచింది. దొరను ఢీకొన్న ధీర ఆమె. నడీడులో గడీలను గడగడలాడించింది. ఎత్తిపట్టిన చేతిలో ఎర్రజెండా అయింది. ఆమె ఎవరో కాదు. మధ్య యుగాల నాటి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన వీరనారి చాకలి ఐలమ్మ. ఆశయమే ఆశగా శ్వాసించింది. సాహసంతోనే సహవాసం చేసింది. తెలంగాణ వీరోచిత సాయుధ రైతాంగ పోరాటానికి ఆమె నాంది పలికింది. భూమి కోసం, నిజాం నిరంకుశ పాలనలో దోపిడికి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటమే ఆమెకు చరిత్రలో సమున్నత స్థానం కల్పించింది.

మన్నూరు భాస్కరయ్య

అది 1944వ సంవత్సర కాలంలో పేద రైతులను భూముల నుంచి తొలగించడం, రైతులు పండించుకున్న పంటలను భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల గూండాలు దౌర్జన్యంగా కోసుకెళ్లడం, అడ్డుకున్న రైతాంగాన్ని చితకబాదడంతో పాటు, అత్యంత క్రూరమైన వెట్టిచాకిరి అమలు జరుగుతున్న రోజులవి. అణగారిన కులాల వారందరూ దొరల పొలాల్లో వెట్టిచాకిరి చేయాలి. అంతటి క్రూరమైన పరిస్థితులను ఎదిరించిన ధీర వనిత చాకలి ఐలమ్మగా పిలవబడే చిట్యాల ఐలమ్మ వరంగల్ జిల్లా రామవర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో 1895లో పుట్టింది. ఆ గ్రామానికి దగ్గరలోనే పాలకుర్తిలో ఐలమ్మకు 13వ ఏట పెళ్లి అయింది. ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె. ఆర్థికంగా వెనకబడిన కుటుంబం.

ఐలమ్మ చిన్నతనం నుండే చురుకుగా ఉండేది. పుట్టింది పేద రజక కుటుంబంలో కనుక తల్లిదండ్రులకు చేదోడు, వాదోడుగా నిలిచేది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరులో మమేకమైంది. భూమి లేకపోతే జీవితం లేదని రక్త తర్పణం చేసిన బందగి దారిలో నడిచింది. పోరు దారిలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది. సంఘంలో చేరితే సంగతి చెప్తానన్న దొరకు ఏ గతీ లేకుండా చేసింది. 'బాంచెన్...నీ కాల్మొక్తా' అన్న జనం చేత బందూకు పట్టించింది. వెట్టిచాకిరీ చేసేవారు అలగా జనం కాదు, సహస్ర వృత్తులు చేసే సకల జనం అని చాటి చెప్పింది. అదనుకోసం చూస్తున్న విస్నూర్ దొర, ఐలమ్మ పొలంలో పంట చేతికొచ్చే సమయానికి ఆ పంట తనకే చెందుతుందని, పండిన పంటను తీసుకు రావాల్సిందిగా భూమిపైకి గూండాలను పంపాడు. సంఘం నాయకులు ఐలమ్మ పంటను కాపాడడానికి జనాన్ని సమీకరించారు. దీంతో గూండాలు కాలికి బుద్ధి చెప్పారు. ఐలమ్మ సంఘపోళ్ల అండతో గూండాలను తరిమికొట్టి తన పంటను ఒడువుగా ఇంటికి చేర్చింది.

ఐలమ్మ ధిక్కారాన్ని విస్నూర్ దేశ్‌ముఖ్ సహించలేకపోయాడు. ఆమెపై అక్రమ కేసులు బనాయించాడు. ఈ పోరాట క్రమంలో ఓ కొడుకును పోగొట్టుకుంది. మరో ఇద్దరు కొడుకులు, భర్త జైలు పాలయ్యారు. నల్లగొండలోని జైలులో వారిని కలిసేందుకు ఒంటరిగా 100 కి.మీ. కాలినడకన వెళ్లి వచ్చేది. ఐలమ్మ భర్త, కుమారులను సైతం అకారణంగా జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. అయినా ఐలమ్మ ధైర్యంగా పోరాడింది. ఎంతో మంది యువకులను చైతన్యపరచి కార్యకర్తలుగా, వాలంటీర్లుగా తయారు చేసింది.

ఐలమ్మ ధిక్కారాన్ని విస్నూర్ దేశ్‌ముఖ్ సహించలేక పోయాడు. ఆమెపై అక్రమ కేసులు బనాయించాడు. ఈ పోరాట క్రమంలో ఓ కొడుకును పోగొట్టుకుంది. మరో ఇద్దరు కొడుకులు, భర్త జైలు పాలయ్యారు. నల్లగొండలోని జైలులో వారిని కలిసేందుకు ఐలమ్మ ఒంటరిగా 100 కి.మీ. కాలినడకన వెళ్లి వచ్చేది. భర్త, కుమారులను సైతం అకారణంగా జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. అయినా ఐలమ్మ ధైర్యంగా పోరాడింది. ఎంతో మంది యువకులను చైతన్యపరచి కార్యకర్తలుగా, వాలంటీర్లుగా తయారు చేసింది. అదే ప్రాంతంలో పనిచేసిన భీంరెడ్డి నర్సింహారెడ్డి, చాకిలం యాదగిరిరావు, కట్కూరి రామచంద్రారెడ్డి, ఆరుట్ల రమాచంద్రారెడ్డి, నల్ల నర్సింహులు, మల్లు స్వరాజ్యం, మద్దికాయల ఓంకార్ లాంటి వాళ్లతో కలసి కమ్యూనిష్టు పార్టీ నిర్మాణానికి పూర్తిగా అంకితమైంది. ఐలమ్మ ఏ గడీ మీద ఏ రాత్రి విరుచుకు పడనుందోనని నిద్రలేని రాత్రులు గడిపారు.

ఐలమ్మ చేసిన పోరాటం ఆ గ్రామంలోని వారిని, ఇంకా చుట్టుపక్కల గ్రామాలైన బమ్మెర దర్దాపల్లి, పల్మాడి, మల్లపల్లి, ముత్తారం, వావిలాల మొదలైన గ్రామాల్లో ప్రజలను ఎంతగానో ఉత్తేజపరిచింది. నాలుగు గ్రామాల్లో గ్రామ రాజ్యాలు స్థాపించి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాలకు పైగా భూమి పంపిణీ చేసిన ఆ మహత్తర పోరాటానికి తొలి ఘట్టం చాకలి ఐలమ్మ పోరాటం. ఆ దీక్ష, ప్రతిఘటన, పోరాట పటిమ ఆ తరం మహిళలతోపాటు ఈ తరం మహిళలను కూడా ఉద్రూతలు ఊపుతుంది. అణగారిన పేదలకు, చేతివృత్తిదారులకు ఐలమ్మ విప్లవ దీక్ష, శక్తి సామర్థ్యాలు ఏనాటికైనా స్ఫూర్తిగానే నిలుస్తాయి. ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న ఊపిరి వదిలింది. ఐలమ్మ అణగారిన వర్గాలకోసం పోరాడిన తీరు తరతరాలకు స్ఫూర్తిదాయకం.

/వ్యాసకర్త ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
సెల్ : 9182373145 /

నిరాశను జయిద్దాం... బతికి సాధిద్దాం...

సందర్భం



క్షణికావేశంలో ఎంతో మంది తమ జీవితాలకు ఆత్మహత్యల రూపంలో ముగింపు పలకటం అత్యంత బాధాకరమైన విషయం. ప్రతీ సంవత్సరం 8 లక్షల మంది వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొంటున్నారని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ప్రతి 40 సెకన్లకు ఒక ఆత్మహత్య జరుగుతోంది. అంటే రోజుకు 3000 మంది ప్రాణాలు విడుస్తున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన ప్రతి ముగ్గురిలో ఒక మహిళ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు వివిధ కారణాలతో తన జీవితంలో రెండు/మూడు సార్లు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. యువకులు, మధ్య వయస్సు కలిగిన వారు (15-45 సంవత్సరాల మధ్య ఉన్న వారు) ఎక్కువగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, కుంగుబాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి, గృహ హింస, వివక్షత, అవమానం, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, మత్తు పదార్థాలు, విఫల ప్రేమ, భావావేశం తదితర కారణాలతో ఆత్మహత్య చేసుకొంటున్నారు. భారత దేశం ఆత్మహత్యల నివేదికలో పన్నెండవ స్థానంలో వుంది. పురుగుమందులు తీసుకుని సుమారు 20 శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆత్మహత్య చేసుకొనేవారిలో రోజువారీ వేతన జీవులు 22.4 శాతం, గృహిణులు 17.1 శాతం, విద్యార్థులు 7.6 శాతం, నిరుద్యోగులు 9.6 శాతం ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. ఆత్మహత్య ప్రయత్నం కూడా మన దేశంలో నేరంగా పరిగణిస్తారు. ఎంతటి సమస్యనైనా తన విచక్షణా జ్ఞానంతో పరిష్కారం కోసం ఆలోచనలు చేయాలి. ముఖ్యంగా మానసిక ఒత్తిడి (స్ట్రెస్) జయించాలి. శారీరక మానసిక సామర్థ్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి. విజయం సాధించినప్పుడు అభినందనలు ఎలా చెబుతారో...ఓటమి పాలైనప్పుడు మరింత ధైర్యం చెబుతూ, వెన్నంటే నడవాలి. ధైర్యం నింపాలి. భరోసా కల్పించాలి. అప్పుడే యువత ఆత్మహత్యలు తగ్గించగలం. సంక్షేమ పథకాలు అమలుతో కొంతమేరకు ఉపశమనం కలిగించినా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచటం ద్వారా, బతుకులకు భరోసా కల్పించటం ద్వారా ఈ ఆత్మహత్యలు తగ్గించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో "ఆత్మహత్యలను నివారించే దిశగా" (వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే) సెప్టెంబర్ 10వ తేదీన అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాయి. నిరాశను జయిద్దాం. బతికి సాధిద్దాం.

- ఐ. ప్రసాదరావు, సెల్: 9948272919

మణిపూర్‌లో మాజీ సైనికుడి హత్య

ఇంఫాల్ : మణిపూర్‌లో ఒక మాజీ సైనికుడు హత్యకు గురయ్యారు. మృతున్ని కాంగ్‌పోక్పి జిల్లాలోని మోటబంగ్‌కు చెందిన లాల్‌బోయ్ మేట్‌గా గుర్తించారు. మృతదేహాన్ని సమీప జిల్లా పశ్చిమ ఇంఫాల్‌లోని సెక్మై ప్రాంతంలో కనుగొన్నారు. స్థానిక సమాచారం మేరకు అక్కడకు వెళ్లిన పోలీసులకు రక్తపు మడుగులో లాల్‌బోయ్ మృతదేహం కనిపించింది. లాల్‌బోయ్‌ను దారుణంగా కొట్టి, హత్య చేశారని ప్రాథమిక విచారణలో వెల్లడయిందని పోలీసులు తెలిపారు.

అల్జీరియా అధ్యక్షుడిగా తెబూనె తిరిగి ఎన్నిక

అల్జీర్స్ : అల్జీరియా తాత్కాలిక అధ్యక్షుడు అబ్దుల్‌మజీద్ తెబూనె (78) తిరిగి ఆ పదవికి అత్యధిక మెజారిటీతో ఎన్నికయ్యారని దేశ ఎన్నికల యంత్రాంగం తెలిపింది. శనివారం జరిగిన ఎన్నికల్లో మొత్తంగా 56,30,000ఓట్లు పోలవ్వగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తెబూనెకు 53,20,000 ఓట్లు లభించాయి. అంటే 94.65శాతం ఓట్లు ఆయనకు పడ్డాయని జాతీయ ఎన్నికల స్వతంత్ర అథారిటీ (ఎఎన్‌ఐఇ) అధిపతి మహ్మద్ చార్ఫి విలేకర్లకు తెలిపారు. దేశ సాయుధ బలగాలు కూడా ఆయనకు మద్దతు ప్రకటించాయి.

లావ్‌రోవ్‌తో జై శంకర్ భేటీ

రియాద్ : సౌదీ రాజధాని రియాద్‌లో రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్‌తో సోమవారం భారత విదేశాంగ మంత్రి జై శంకర్ భేటీ అయ్యారు. భారత్ – గల్ఫ్ సహకార మండలి (జిసిసి) విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఇక్కడకు వచ్చిన వీరు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రియాద్ నుండి జై శంకర్ జర్మనీ వెళతారు. అక్కడ ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై జర్మనీ నేతలతో చర్చిస్తారు. ఆ తర్వాత ఆయన జెనీవాను సందర్శిస్తారు. ఉక్రెయిన్ ఘర్షణలపై భారత్‌తో సహ మూడు దేశాలతో తాను నిరంతరంగా సంబంధాలను కలిగివున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించిన నేపథ్యంలోనే లావ్‌రోవ్‌తో జైశంకర్ సమావేశం జరగడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలు జరపాలన్న భావన నెలకొంటే తాను అందుకు సిద్ధంగా వున్నానని పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించిన రెండు వారాల్లోపై పుతిన్ వ్యాఖ్యలు వెలువడ్డాయి.

దర్యాప్తు పురోగతిపై 17లోగా నివేదిక

- అభయ కేసులో సిబిఐకి సుప్రీం ఆదేశం
- మంగళవారానికల్లా విధుల్లో చేరండి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్‌జి కర్ కేసులో దర్యాప్తు పురోగతిపై తాజా నివేదికను ఈనెల 17లోగా తనకు సమర్పించాలని సుప్రీం కోర్టు సోమవారం సిబిఐని ఆదేశించింది. ఈ కేసును విచారించిన చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. అత్యాచార ఘటన జరిగిన సమయం, వివరాలతోపాటు సిసి టివి ఫుటేజ్ సిబిఐకి ఇచ్చారా? లేదా? అని సుప్రీంకోర్టు సూటిగా ప్రశ్నించింది. 'శాంపిల్స్ ఎవరు సేకరించారు' అనేది ఈ కేసులో ముఖ్యమైన ప్రశ్న అని, దీనిపై తాజా నివేదిక దాఖలు చేయాలని కోరింది.

శరీరంపై గాయాలు

ఘటన తరువాత బాధితురాలి శరీరంపై గాయాలు ఉన్నాయని సుప్రీం కోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరీక్ష జరిపిన ఫోరెన్సిక్ రిపోర్ట్, ఎయిమ్స్‌కు పంపి పరిశీలించాలని సిబిఐ నిర్ణయించిందని చెప్పారు. దర్యాప్తులో భాగంగా సిసి టివి ఫుటేజీని తాము పరిశీలిస్తున్నామని సిబిఐ పేర్కొంది. మరోవైపు సిఐఎస్ఎఫ్ సిబ్బందికి బెంగాల్ ప్రభుత్వం సహకరించడం లేదని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఆర్‌జి కర్ ఆస్పత్రి వద్ద మూడు మహిళా సిఐఎస్ఎఫ్ కంపెనీలు ఉంటే, ఒక కంపెనీకి మాత్రమే వసతులు కల్పించారని ప్రస్తావించింది. కాగా, వసతులు కల్పించామని బెంగాల్ ప్రభుత్వం చెప్పింది. మూడు వారాల తరువాత సిఐఎస్ఎఫ్‌కి సదుపాయాలు కల్పించారని కేంద్రం పేర్కొంది. మరోవైపు బెంగాల్‌లో వైద్యుల భద్రతకు తీసుకున్న చర్యలపై బెంగాల్ ప్రభుత్వం స్టేటస్ రిపోర్టు దాఖలు చేసింది.

తమ వద్ద ఫోరెన్సిక్ నిర్ధారణ రిపోర్టు ఉందని, దీని ప్రకారం 9:30 గంటలకు వైద్యురాలి మృతదేహం వెలుగులోకి వచ్చిందని కోర్టుకు తుషార్ మెహతా వెల్లడించారు. వైద్యురాలి జీన్స్, లో దుస్తులు తొలగించి ఉన్నాయని, అవి సమీపంలో ఉన్నాయని, వైద్యురాలు అర్ధనగ్నంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇక శరీరంపై గాయం గుర్తులు కూడా ఉన్నాయని తుషార్ మెహతా పేర్కొన్నారు.

కీలకపత్రం అదృశ్యం

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా ట్రైనీ డాక్టర్ శవపరీక్షకు సంబంధించిన కీలక పత్రం అదృశ్యమైంది. ఈ విషయం తెలుసుకున్న సుప్రీంకోర్టు.. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. శవపరీక్ష కోసం బాధితురాలి మృతదేహంతోపాటు ఆమె దుస్తులు కూడా పంపారా? అని న్యాయవాది ప్రశ్నించారు. దీంతో పోస్టుమార్టం కోసం అవసరమైన కీలకపత్రం గురించి సిజెఐ డివై చంద్రచూడ్ ఆరా తీశారు. పోస్టుమార్టం కోసం మృతదేహంతో పాటు ఏమి పంపారో అన్నది సంబంధిత చలాన్‌లోని కాలమ్‌లో కానిస్టేబుల్ పూరించాల్సి ఉంటుందని తెలిపారు. ఆ పత్రం లేకుండా శవపరీక్ష నిర్వహించారేని బెంగాల్ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌ను ఉద్దేశించి అన్నారు.

ప్రభుత్వం దాఖలు చేసిన పత్రాల్లో ఈ చలాన్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదని జస్టిస్ జెబి పార్దివాలా పేర్కొన్నారు. ఒకవేళ అది మిస్ అయితే అలా ఎందుకు జరిగిందో అన్నది వివరణ ఇవ్వాలని కపిల్ సిబల్‌కు సూచించారు. ఆ చలాన్‌ను కోర్టుకు సమర్పిస్తామని, అయితే కొంత సమయం కావాలని కోర్టును ఆయన అభ్యర్థించారు. మరోవైపు బాధితురాలి మరణం, ఎఫ్ఐఆర్ నమోదు మధ్య 14 గంటల ఆలస్యం జరిగినట్టు కేసు విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ గుర్తు చేశారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై నివేదికను సెప్టెంబరు 17లోగా సమర్పించాలని సిబిఐకి ధర్మాసనం సూచించింది. బాధితురాలి ఫోటోలను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఆదేశించింది.

డాక్టర్ల నిరసన వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది రోగులు మృతి చెందినట్టు సుప్రీంకోర్టుకు పశ్చిమ బెంగాల్ సర్కారు వెల్లడించింది. దీంతో నిరసన చేస్తున్న బెంగాల్ వైద్యులు మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు తిరిగి విధుల్లోకి చేరాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అల్టిమేటం జారీ చేసింది. మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు వైద్యులు విధుల్లో హాజరైనట్లయితే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి తాము తెలియజేస్తామని పేర్కొంది. డాక్టర్లకు భద్రతా సౌకర్యాలు కల్పించినప్పటికీ విధులకు దూరంగా ఉంటే భవిష్యత్తులో చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించింది.

పరిహారం సెస్ భవిష్యత్తుపై చర్చించాం

- వైద్య బీమా జిఎస్‌టిని ప్రజలకు మేలు చేసేలా పునర్ వ్యవస్థీకరించాలి : కేరళ మంత్రి బాలగోపాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పరిహారం సెస్ భవిష్యత్తుపై కూడా వివరంగా చర్చించినట్లు కేరళ ఆర్థికశాఖ మంత్రి కెఎన్ బాలగోపాల్ వెల్లడించారు. సోమవారం నాడిక్కడ జరిగిన 54వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత జిఎస్‌టి రేట్లు ఆదాయ తటస్థ రేటు కంటే చాలా తక్కువగా ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యను పరిష్కరించేందుకు ఈ అంశాన్ని లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కేరళ అభిప్రాయపడిందని తెలిపారు. జిఎస్‌టి సామరస్యానికి సంబంధించి రాష్ట్ర ఆందోళనలు కూడా సమావేశంలో పంచుకున్నట్లు పేర్కొన్నారు. ఐజిఎస్‌టి ఎందుకు నెగిటివ్ అవుతుందో పరిశీలించిన తర్వాతే రాష్ట్రాల నుంచి రికవరీ వంటి చర్యలు చేపట్టాలని కేరళ స్పష్టం చేసిందని అన్నారు. దీనిపై అధ్యయనం చేసేందుకు అధికారుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు బాలగోపాల్ తెలిపారు. జిఎస్‌టి తొలిదశలో ఆలస్యమైన రుణాలను మాఫీ చేయడం, పన్ను వివాదాలను మాఫీ చేయడంతోపాటు గత జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వీలైనంత త్వరగా అమలు చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. వైద్య బీమా జిఎస్‌టిని సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేలా పునర్ వ్యవస్థీకరణ చేయాలని డిమాండ్ చేశారు. చక్కెర రహిత స్నాక్స్‌పై పన్ను రేటును సమగ్రంగా సవరించాలన్న కేరళ డిమాండ్‌పై జిఎస్‌టి కౌన్సిల్ కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. కేరళ డిమాండ్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలనే కేరళ డిమాండ్‌తో ఇతర రాష్ట్రాలు కూడా ఏకీభవించాయన్నారు. దీని కోసం పన్ను రేట్లను నిర్ణయించే మంత్రివర్గ కమిటీ ఈ విషయాన్ని వివరంగా చర్చించాలని అన్నారు. బి2సి ఇ-ఇన్‌వాయిస్ ప్రాజెక్ట్‌ను స్వాగతించామని, కేరళ పైలట్ ప్రాజెక్ట్‌లో భాగం కావచ్చని తెలిపారు.

ఇఎన్‌ఎను జిఎస్‌టి నుంచి తొలగించాలి

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మద్యం తయారీలో వినియోగించే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఇఎన్‌ఎ)ను జిఎస్‌టి పరిధి నుంచి మినహాయించి, రాష్ట్ర పన్నుల పరిధి (వ్యాట్)లోకి కొనసాగించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. సోమవారం నాడిక్కడ జరిగిన 54వ జిఎస్‌టి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీమాపై జిఎస్‌టిని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని, వృద్ధులు, మానసిక వికలాంగులకు బీమాపై జిఎస్‌టిని పూర్తిగా మినహాయించాలని కోరారు. పర్యావరణ హితాన్ని పెంపొందించే విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే విధంగా, ఆ రంగంలో ఉపయోగించే విడి భాగాలపై ఉన్న జిఎస్‌టిని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరారు. ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లపై ఉన్న పన్నును సరళీకరించి, తగ్గించాలని ప్రతిపాదించారు. ఎపిసిఒఎస్ ద్వారా నిర్వహించే అవుట్ సర్వీస్ సేవలపై జిఎస్‌టి మినహాయించాలన్నారు. జిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 16(4) అమలులో ఉన్న ఇబ్బందులను తొలగించి, పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. విద్యా సంస్థలు, యూనివర్సిటీల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనలను ప్రోత్సహించేలా, ఆయా సంస్థలకు వచ్చే గ్రాంట్లపై ఉన్న జిఎస్‌టిని తొలగించాలన్నారు. వచ్చే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించాలని కోరారు.

సిరియాలో ఇజ్రాయిల్ వైమానిక దాడులు

- 16మంది మృతి, 36మందికి గాయాలు

అమ్మాన్, కైరో : పశ్చిమ సిరియాలో శనివారం రాత్రంతా సాగిన ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో 16మంది మరణించారు. డజన్ల సంఖ్యలో గాయపడ్డారని సిరియా ప్రభుత్వ మీడియా సోమవారం తెలిపింది. దీనితో పాటూ కొన్ని నివాస ప్రాంతాల్లో నష్టం కూడా జరిగిందని పేర్కొంది. ఏప్రిల్‌లో డమాస్కస్‌లోని ఇరాన్ ఎంబసీ కాంపౌండ్‌పై దాడి జరిగిన తర్వాత మళ్ళీ అంత భీకరంగా దాడులు జరిగింది ఇప్పుడేనని సిరియా అధికారులు తెలిపారు. కాగా దీనిపై ఇజ్రాయిల్ వెంటనే ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. సిరియాలో దాడి చేసినట్లు వార్తలు వచ్చినప్పుడల్లా వ్యూహాత్మకంగా ఇజ్రాయిల్ మౌనం పాటిస్తోంది. శనివారం రాత్రి 11.20గంటల సమయంలో సెంట్రల్ సిరియాలోని పలు మిలటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపిందని మిలటరీ వర్గాలను ఉటంకిస్తూ సిరియా ప్రభుత్వ వార్తా సంస్థ సానా తెలిపింది. అయితే ఏ లక్ష్యాలపై దాడి జరిగిందన్నది ప్రత్యేకంగా వివరించలేదు. సిరియా వైమానిక రక్షణ బలగాలు కొన్ని క్షిపణులను కూల్చివేశాయి. ఈ దాడుల్లో 36మంది గాయపడ్డారని వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా వుందని సానా వెల్లడించింది. మధ్యధరా సముద్ర తీరానికి సమీపంలో హమా ప్రావిన్స్‌లో మైసాఫ్ దగ్గర గల రసాయన ఆయుధాల ఉత్పత్తికి సంబంధించిన ప్రధానమైన మిలటరీ రీసెర్చ్ కేంద్రంపై అనేకసార్లు దాడులు జరిగాయని ప్రాంతీయ నిఘా వర్గాలు తెలిపాయి. ఆయుధ ఉత్పత్తి కార్యక్రమంలో పనిచేస్తున్న ఇరాన్ సైనిక నిపుణుల బృందం ఆ కేంద్రంలో వుందని భావిస్తున్నారు. అయితే అది రసాయన ఆయుధాల కేంద్రమని వస్తున్న వార్తలను ఇరాన్, సిరియాలకు సన్నిహితమైన సీనియర్ ప్రాంతీయ మిలటరీ వర్గాలు ఖండించాయి.

ఇరాన్ ఖండన

సిరియాపై జరిగిన నేరపూరితమైన ఈ దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ సెంటర్‌పై లేదా ఇరాన్ రక్షణలో గల కేంద్రంపై దాడి గురించి నిర్ధారించడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నాజర్ కనేని చెప్పారు.

22 లక్షల మంది గాజన్లకు అత్యంతవసరంగా ఆహారం : ప్రపంచ ఆహార కార్యక్రమం పిలుపు

గాజాలో పదకొండు మాసాల దాడుల తరువాత 22 లక్షల మంది ప్రజలు తీవ్ర ఆకలితో బాధపడుతున్నారని, వారికి ఆహారం, సాయం తక్షణమే అందించాలని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యు ఎఫ్‌పి) పిలుపునిచ్చింది. వారికి ఆహారం, జీవనోపాధి సమకూర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నప్పటికీ వాటి సరఫరాలపై ఆంక్షలు, అక్కడి నుంచి ఖాళీ చేయించడాలు వంటి చర్యలు పెద్ద ఆటంకంగా ఉన్నాయని డబ్ల్యుఎఫ్‌పి తెలిపింది. గాజా స్ట్రిప్‌లో తక్షణ కాల్పుల విరమణకు ఈ ఐరాస సంస్థ పిలుపునిచ్చింది.

అబూదాబి యువరాజుతో మోడీ చర్చలు

- ద్వైపాక్షిక సంబంధాలపై దృష్టి

న్యూఢిల్లీ : అబూదాబి యువరాజు షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ బిన్ జవేద్ అల్ నహయాన్‌తో ఇక్కడ హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై ఇరువురు చర్చించారు. సహకారానికి అవకాశం వున్న రంగాలపై కూడా వారు చర్చించారు. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో తెలిపారు. 2015లో ప్రధాని మోడీ యుఎఇలో పర్యటించిన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య గల ద్వైపాక్షిక సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరాయి. 2022లో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం, 2023లో స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్లపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. ఇరుదేశాల ఆర్థిక లావాదేవీలకు రూపాయిని, దిర్హమ్‌ను ఉపయోగించాలని నిర్ణయించాయి. 2022–23లో 8500కోట్ల డాలర్ల మేరకు ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి చూసినట్లైతే భారత్‌లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన నాలుగు దేశాల్లో యుఎఇ కూడా వుంది. ఎమిరేట్స్‌లో దాదాపు 35లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. భారత్ అందించిన క్రియాశీల మద్దతుతోనే యుఎఇ, ఎస్‌సిఓలో చర్చల భాగస్వామిగా చేరింది. బ్రిక్స్‌లో కూడా సభ్య దేశంగా చేరింది.

రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కుట్ర

- ఢిల్లీ ధర్నాలో ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మనువాద భావజాలాన్ని నెత్తికెత్తుకుని, అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను తుంగలో తొక్కాలని ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ విమర్శించారు. డిఎస్‌ఎంఎం ఆధ్వర్యాన ఢిల్లీలో జరిగిన ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్ మాట్లాడుతూ.. పార్లమెంటు భవనంలో అంబేద్కర్ విగ్రహం ఉన్న స్థలం నుండి తొలగించి అప్రధాన స్థానానికి మార్చారని, ఇది కేవలం విగ్రహ స్థలం మార్పు మాత్రమే కాదని, అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను రూపుమాపేందుకు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి చేస్తున్న కుట్రలో భాగమేనని అన్నారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నాడే ఆర్‌ఎస్‌ఎస్ దాన్ని పూర్తిగా వ్యతిరేకించిందని, మనువాదాన్ని మాత్రమే రాజ్యాంగంగా గుర్తిస్తామని ప్రకటించారని విమర్శించారు. రాజ్యాంగానికి అనేక పరిమితులు ఉన్నా అది సెక్యులరిజానికి కట్టుబడి ఉందని అన్నారు. అందులోని 16 నుంచి 18 వరకు ఉన్న ఆర్టికల్స్‌లో భారత ప్రజలకు అనేక హక్కులు కల్పిస్తున్నదని, సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, అంటరానితనం నిర్మూలన, సమానత్వం వంటి అనేక అంశాలు ఉన్నాయని తెలిపారు. సంపద కేంద్రీకరణను నివారించాలని, సోషలిస్టు తరహా ప్రభుత్వాన్ని స్థాపించాలని ఆదేశిక సూత్రాల్లో తెలిపిన అనేక అంశాలు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. అంబేద్కర్ భావజాలం, ఆలోచనా విధానం భవిష్యత్తు తరాలకు అందించాలని, నాటి రాజ్యాంగ నేతలు, పాలకులు పార్లమెంట్లోనూ, వివిధ రాష్ట్రాల శాసనసభల ప్రాంగణంలోనూ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పుడు ఆ విగ్రహాలను తొలగించడంతోపాటు ఆయన ఆలోచన విధానాన్ని కూడా రూపుమాపాలని ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి భావిస్తున్నదని విమర్శించారు. హిందుత్వ మనువాద శక్తులను ఓడించడం ద్వారానే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లగలమని ఆయన అన్నారు. ఈ ధర్నాలో డిఎస్‌ఎంఎం నాయకులు నీతూప్రసాద్, దళిత హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు నిర్మల్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు విక్రమ్ సింగ్, ఎఐకెఎస్ నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరవం, మానవత్వం ఏవి ?

- ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలపై రాహుల్ విమర్శలు

వాషింగ్టన్ : భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరవం, మానవత్వం వంటివి కనిపించకుండా పోయాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. టెక్సాస్‌లోని డల్లాస్ నగరంలో భారత సంతతికి చెందిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ "భారతదేశం అంటే ఒకే భావజాలమని ఆర్‌ఎస్‌ఎస్ భావిస్తుంది, కానీ, భారత్ అంటే వైవిధ్యభరితమైన భావజాలాల సమ్మేళనమని మనం విశ్వసిస్తాం" అని పేర్కొన్నారు. "అమెరికాలో వున్నట్లుగానే మేం కూడా ప్రతి ఒక్కరికీ ప్రాతినిధ్యం వుండాలని విశ్వసిస్తాం. ప్రతి ఒక్కరికీ కలలు కనే హక్కు వుంది. ప్రతి ఒక్కరికీ వారి కులం, మతం, భాష, సంప్రదాయం, చరిత్రలతో సంబంధం లేకుండా కలలు కనేందుకు అనుమతించాలి, వారికీ అవకాశం ఇవ్వాలి." అని రాహుల్ వ్యాఖ్యానించారు. కానీ మనం ఇప్పుడు వాటి కోసం పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. భారత రాజ్యాంగంపైనే ప్రధాని మోడీ దాడి చేస్తున్నారని ఇటీవల జరిగిన ఎన్నికల్లో లక్షలాదిమంది ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. భారతదేశమంటే పలు రాష్ట్రాల సమాఖ్య, అందువల్ల అన్ని భాషలను, మతాలను, సంప్రదాయాలను, కులాలను గౌరవించాలి. రాజ్యాంగం కూడా దీనినే నిర్దేశిసోందని చెప్పారు. భారత్, అమెరికాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాహుల్ గాంధీ అమెరికా వచ్చారు. "మన రాజకీయ వ్యవస్థల్లో, పార్టీల్లో ప్రేమ, గౌరవం, మానవత్వం వంటివి కనిపించకుండా పోతున్నాయి. మానవులందరినీ ప్రేమించాలి. కేవలం ఒక మతానికి లేదా ఒక కమ్యూనిటీకి, కులానికి, రాష్ట్రానికి చెందిన వారిని లేదా ఒకే భాష మాట్లాడేవారిని ప్రేమిస్తామనడం సరికాదు." అని రాహుల్ పేర్కొన్నారు. భారత్‌ను నిర్మించేందుకు ప్రయత్నించే ప్రతి ఒక్కరినీ గౌరవించాలని, అంతేకానీ శక్తివంతులైన వారిని మాత్రమే గౌరవించడం కాదని, బలహీనులను కూడా గౌరవించాలని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావిస్తూ 'మన సంప్రదాయం, భాషపై బిజెపి దాడి చేస్తోందని. దేశ రాజ్యాంగంపైనే దాడి చేసేవారు మన మత సాంప్రదాయాలపై కూడా దాడి చేస్తారనే భావన సర్వత్రా నెలకొందని రాహుల్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నిమిషాల వ్యవధిలోనే దేశంలో ఏ ఒక్కరూ బిజెపిని, ప్రధానిని చూసి భయపడలేదు. ఇది ప్రజలు సాధించిన గొప్ప విజయం' అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై దాడిని అంగీకరించేది లేదని ప్రజలు స్పష్టం చేశారన్నారు. అలాగే మన మతంపై దాడిని కూడా ఆమోదించేది లేదన్నారు.

వియత్నాంలో యాగీ బీభత్సం

- 63మంది మృతి

హనోయ్ : వియత్నాంలో యాగి తుపాను కారణంగా భారీ వర్షాలతో సంభవించిన వరదలు, కొండచరియలు కూలిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 62 మంది చనిపోయారు. మరో 22మంది గల్లంతయ్యారు. శనివారం తుపాను తీరాన్ని దాటిన సమయంలో తొమ్మిది మంది మరణించగా, ఆ తరువాత వరదల్లో 53మంది చనిపోయారు. కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఆరుగురు మరణించారని ప్రకృతి విపత్తుల నివారణ, నియంత్రణా విభాగం వెల్లడించింది. ప్రధానంగా ఐదు ప్రావిన్స్‌ల్లో మరణాలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. పలు నదుల్లో నీటిమట్టం ప్రమాదకర స్థాయిలు దాటి ప్రవహిస్తున్నాయి. యెన్ బై, హ గియాంగ్ నగరాలతో సహ ఉత్తర పర్వత ప్రాంతాలు పలు నీటిలో మునిగాయి. భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో అనేక ప్రాంతాలు అంధకారంలో ఉన్నాయి.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
CIN No.: L85110KA1987PLC008699
డి.నెం.4-1-1, గాయత్రీ ప్లాజా, 1వ అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 76250 79146
ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX-IV-A [see proviso to rule 8 (6)]
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి తేది.17-10-2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే శ్రీమతి అడుసుమల్లి శ్రీలక్ష్మి (ఋణగ్రహీత) మరియు శ్రీ అడుసుమల్లి నాగరాజు (సహ-ఋణగ్రహీత) వార్లను తేది.09.09.2024 నాటికి రూ. 25,85,525/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ. 15,50,000/- (అక్షరాల పదిహేను లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ. 1,55,000/- (అక్షరాల ఒక లక్షా యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-జిల్లా, పెదకాకాని గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం. 183/1ఎ, 179, ప్లాట్ నెం.8 (భాగం), సమీప డోర్ నెం.1-45లో ఉన్న విస్తీర్ణం 84 చ॥గ॥ లేదా 70.23 చ॥మీ॥ల ఉత్తర భాగం స్థలంలో ఆర్‌సిసి బిల్డింగ్ అందు యావదాస్తి. **హద్దులు: తూర్పు:** ఎస్.బేబి సరోజిని ఆస్తి, **దక్షిణం:** ఎస్.బేబి సరోజిని ఆస్తి, **పడమర:** ప్లాట్ నెం.7, **ఉత్తరం:** జాయింట్ బజార్.
ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్: (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.
ఇ-వేలంలో పాల్గొనడానికి https://sarfaesi.auctiontiger.net లింక్‌ను చూడగలరు.

తేది : 09.09.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు — కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
గుడివాడ బ్రాంచ్ (0895)
ఎన్‌టిఆర్ స్టేడియం కాంప్లెక్స్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301. ఫోన్: 8331015683

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టబద్ధమైన వారసులకు డిమాండ్ నోటీసు

టు:
(1) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ అడపా వెంకట రమణ (లేటు), తండ్రి: సత్యనారాయణ (లేటు), డి.నెం 18 266, పెదఎరుకపాడు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521301.
(2). చట్టబద్ధమైన వారసులు-1: శ్రీమతి అడపా శ్రీదేవి, భర్త: శ్రీ అడపా వెంకట రమణ (లేటు), డి.నెం 18 266, పెద్దఎరుకపాడు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.
(3). చట్టబద్ధమైన వారసులు-2: శ్రీమతి అడపా శ్రావణి, తండ్రి: శ్రీ అడపా వెంకట రమణ (లేటు), డి.నెం 18 266, పెద్దఎరుకపాడు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (0895) నుండి శ్రీ అడపా వెంకట రమణ (లేటు) పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేదీ 29.08.2024 నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
KCCs అకౌంట్ నెం. 0895840006660	రూ. 32,00,000/- తేది: 24.07.2015	రూ. 44,31,582/-	10.90% (ROI) + 2% (Penal Int)

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 29.06.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.44,31,582.00/- (అక్షరాల నలభై నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, ఆర్.ఎస్.నెం. 29/1, డోర్ నెం. 18/267-C1, మొత్తం **ఎ. 0-10 సెంట్లు లేదా 484 చ॥గ॥ లేదా 405.14 చ॥మీ స్థలం మరియు అందులోని పెంకుటిల్లు. హద్దులు:** ఉత్తరం: పండెళ్ల శివయ్య స్థలం, దక్షిణం: కమ్మిలి రమా దేవి స్థలం, తూర్పు: బజారు, పడమర: అడపా వెంకట రమణ స్థలం. **డాక్యుమెంట్ నెం. 210/1997, తేది. 22.12.1997. టైటిల్ హోల్డర్: శ్రీ అడపా వెంకట రమణ.**

తేది: 29.08.2024, — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాడ — కెనరా బ్యాంక్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రీ ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
ఋణగ్రహీత: 1.కాటమరెడ్డి వెంకటలక్ష్మి, డి.నెం.2-73, 2/19, బ్రాడీపేట, గుంటూరు-522002. **2వ చిరునామా:** ఫ్లాట్ నెం.502, గరుడాద్రి మేఫెయిర్ అపార్ట్‌మెంట్, విఐపి రోడ్డు, అంకిరెడ్డిపాలెం, గుంటూరు-522005.
సహ-ఋణగ్రహీత: 2.శ్రీనివాసరావు బలిజి, డి.నెం.2-73, 2/19, బ్రాడీపేట, గుంటూరు-522002. **2వ చిరునామా:** ఫ్లాట్ నెం.502, గరుడాద్రి మేఫెయిర్ అపార్ట్‌మెంట్, విఐపి రోడ్డు, అంకిరెడ్డిపాలెం, గుంటూరు-522005.

మీలో నెం.1 & 2 ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **గుంటూరు** బ్రాంచి నుండి **గృహఋణ** సౌకర్యాన్ని మీలో నెం.1 పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది.02.09.2024** నాటికి **రూ. 38,90,921/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల తొంభై వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, ఎ.టి.అగ్రహారం, 2వ లేన్, నల్లపాడు గ్రామ డి.నెం.111/1, ఎ.1055 సెంట్లలో 272 చ॥గ॥ల దక్షిణం వైపు రోడ్డు వైడెనింగ్ కొరకు 17.44 చ॥గ॥లు మున్సిపల్ కార్పోరేషన్‌కు ఇవ్వగా మిగిలిన 256.56 చ॥గ॥ల స్థలంలో గల **"శ్రీవారి నిలయం" హద్దులు: తూర్పు:** ములగాడ మురళీకృష్ణ మరియు వి.పద్మజ గార్ల పార్ట్ సైట్, **దక్షిణం:** ఎ.టి.అగ్రహారం 2వ లైన్ మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **పడమర:** జి.బాపినీడు మరియు పి.నారాయణరావు గార్ల పార్ట్ సైట్, **ఉత్తరం:** జి.శ్రీధర్ ఆస్తి.
ఈ హద్దుల మధ్య విస్తీర్ణం 256 చ॥గ॥ల 214.50 చ॥మీ॥ల స్థలంలో శ్రీవారి నిలయం తో పాటు అన్ని హక్కులు మరియు అనుబంధాలు మొ॥నవి వాటితో సహా
షెడ్యూల్-బి: అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా 32.07 చ॥గ॥ లేదా 26.81 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణం 256.56 చ॥గ॥ల 214.50 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల **"శ్రీవారి నిలయం"**, ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న ఒక ప్లాట్ నెం. 202, ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి) పైనుదహరించిన వాటా స్థలానికి కేటాయించబడినది. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కానమ్ కారిడార్, లిఫ్ట్ & స్టెయిర్‌కేస్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
ఈ హద్దుల మధ్య ఫ్లాట్ నెం.202, ఫస్ట్ ఫ్లోర్ అనగా శ్రీవారి నిలయం యొక్క స్టిల్ట్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ పైన మరియు అన్ని సౌకర్యాలతో పాటు దాని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు సౌకర్యాల హక్కులతో సహా, అనుబంధాలు మొ॥నవి మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ మిడ్ సైజ్ పార్కింగ్ ఏరియా కేటాయింపుతో సహా
పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **ది.29.08.2024 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది.** ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.02.09.2024** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 09.09.2024 — సం/-అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

VISTAAR FINANCE
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు : ప్లాట్ నం. 59 & 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్, బిటిఎం లేఔట్ స్టేజి 2, బెంగలూరు - 560 076, www.vistaarfinance.com
బ్రాంచి ఆఫీసు : డోర్ నం. 39-10-7, కార్వి బిల్డింగ్స్, 2వ అంతస్తు, లబ్బీపేట, మున్సిపల్ వాటర్ ట్యాంక్ ఎదురుగా, విజయవాడ, ఆం.ప్ర.-520 010

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 & 9తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తాకట్టుదారులకు / హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, ఏవైతే షార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింది నోటీసు అనుసరించి ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8&9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు షార్ఫసీ యాక్ట్ 2002 క్రింద **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే **స్వాధీనంచేసుకోబడినవి.** సెక్యూర్డ్ అసెట్స్ **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" 27.09.2024**న ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది. ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయబడుచున్నది ఏమనగా, వెబ్‌సైట్ : **website : https://sarfaesi.auctiontiger.net** వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా బహిరంగంగా నిర్వహించబడుతుంది.

క్ర సం.	1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తాకట్టుదారు పేరు, 2. ఖాతా నం.	ఆస్తి వివరణ	రిజర్వుధర / ధరావత్తు (ఇఎండి) / బిడ్ పెంపుదల మొత్తాలు	ఎ) డిమాండ్ నోటీసు తేది / బి) స్వాధీనతా తేది / సి) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు	ఇ-వేలం తేది & సమయం / ధరావత్తు దాఖలుకు చివరి తేది / ఆస్తి పరిశీలన తేది & సమయం
1.	1. శ్రీ త్రినాథ్ గార్లపాటి, 2. శ్రీమతి లీలా నాగ రాధిక గార్లపాటి, ఖాతా నం. 0176 ఎస్‌బిఎంఎల్00848	కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ విజయవాడ, దామెర నగర్, పప్పుల మిల్ రోడ్, ఆర్ఎస్ నం.228/1 & 229/3, వార్డు నం.29, అసెస్మెంట్ నం.245356, డోర్ నం.74-32-1 & 74-32-10 లో 100చ.అ.ల పార్కింగ్ ఏరియా, 950చ.అ.లు, 250చ.అ.ల ఉమ్మడి ఏరియా ప్లింత్ ఏరియాతో గోదావరి బ్లాక్‌లో నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.ఎఫ్5తోపాటు 3038చ.గ.లు లేదా 2540.162చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో 67చ.గ.లు లేదా 56.01చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు సూచించజాలని స్థిరాస్తి యొక్క మొత్తం భాగం. సైటు సరిహద్దులు: తూర్పు: గాజుల నారాయణ రావు & ఇతరుల ఆస్తి; దక్షిణం: మెసర్స్ దమేర కన్సెర్న్స్ దాల్ & మిల్; పడమర: 30అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్, ఉత్తరం: విష్ణు బిల్డర్స్; గోదావరి బ్లాక్‌లో ఐదవ అంతస్తులోని ఎఫ్-5 సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై & లిఫ్టు, దక్షిణం: ఒపెన్ టు స్కై; తూర్పు: ఒపెన్ టు స్కై; పడమర: ఉమ్మడి కారిడార్ & మెట్లు.	రిజర్వుధర రూ. 34,20,000/- ; ధరావత్తు (ఇఎండి): రూ. 3,42,000/- ; బిడ్ పెంపుదల మొత్తాలు: 5,000/-	ఎ) డిమాండ్ నోటీసు తేది : 24.11.2023 ; బి) లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 20.02.2024 ; సి) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు : రూ. 32,37,803.07 ; డి) స్వాధీనం : భౌతికం.	ఇ-వేలం తేది & సమయం : 27.09.2024న ఉ॥ 11:30 గం.లు నుండి మ॥ 12:30 గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) ; కెవైసితో ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది : 26.09.2024 సా॥ 5:00గం.లు ; పరిశీల తేది 13.09.2024 & 19.09.2024 ఉ॥11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.లు మధ్య.

1) ఆసక్తిగల బిడ్డరుదారులందరూ వెబ్‌సైట్ website https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది, వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షన కొరకు సంప్రదించండి : **మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్; సంప్రదించాల్సింది : శ్రీ రామ్ శర్మ, సంప్రదించాల్సిన నంబరు : 8000023297/ 079-618136803. ఇ-మెయిల్ ఐడి : ramprasad@auctiontiger.net , support@auctiontiger.net** 2) ఇ-వేలంలో పాల్గొనుటలోని నియమాలు & నిబంధనల పై తదుపరి వివరాల కొరకు దయచేసి దర్శించండి : https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com 3) రుణ భారాలు : అధీకృత అధికారికి తెలిసినంత వరకు రుణభారాలు లేవు. బిడ్డరుదారులు వారి స్వంత ఏర్పాట్లను చేసుకోవలసిందిగా కోరబడుచున్నది. 4) ధరావత్తును డిపాజిట్ చెల్లింపులు : **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఖాతా నం.915030002126946, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ యుటిఐబి0001541కు క్రెడిట్ డిపాజిట్‌చేయవలెను.** 5) సందేహాలు, ఆస్తి పరిశిలన మరియు తదుపరి వివరాల కొరకు, దయచేసి **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క సంబంధిత అధికారి- **శ్రీ రమేష్ కుందకర్ల (మొబైల్ నం. 95733 38575)**ను సంప్రదించవచ్చును.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్-2002 యొక్క రూల్ 9(1) క్రింద ఈ నోటీసు రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తాకట్టుదారులు / హామీదారులుకు 15 రోజుల నోటీసుగా కూడా భావించవచ్చును.

తేది : 10.09.2024, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

మీకోసం

ఉడికించిన బంగాళ దుంపలను ఎగ్ స్లైసర్‌తో కోస్తే ముక్కలు చక్కగా వస్తాయి.

జీవన సౌరభం

అవసరానికి మించి డబ్బు సంపాదించే దానికన్నా కొంచెమైనా సహాయం చేసే గుణంగొప్పది.

JEEVANA జీవన the family

సాయం చేద్దాం!

చేయి చేయి కలుపుదాం
సాయం కోసం కదులుదాం!
చిట్టి చిట్టి చేతులతో
చిన్న చిన్న సాయం చేద్దాం!

రోజూ మనం వాడుకునే
పాకెట్ మనీలో కొంత
వరద ప్రాంత ప్రజల కోసం ఇద్దాం!
కిడ్డీ బ్యాంకులో దాచిన సొమ్మును
కాదనకుండా ఇచ్చేద్దాం!

బుక్స్, బాగ్స్ నీటి పాలైన మన
మిత్రులందరికీ అండగా ఉందాం!
సేవాగుణం కలిగి
ఆపదలో ఉన్న వారిని
ఆదుకోవడంలో ముందుందాం
అందరికి ఆదర్శంగా నిలుద్దాం!
సాయం చేద్దాం
బాధితులకు చెయ్యందిద్దాం!

– ఏడుకొండలు కళ్ళేపల్లి
మచిలీపట్నం

జత చేయండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు వాటికి ఎదురుగా ఆ బొమ్మల నీడలు ఉన్నాయి. ఏ బొమ్మకు ఏ నీడ జతవుతుందో చూడండి.



నేను గీసిన బొమ్మ

కంచర్ల ఇషిత,
5వ తరగతి,
సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు,
మంగళగిరి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వైకల్యాన్ని అధిగమించి ప్రపంచాన్ని జయించారు..

కాలు చెయ్యి లోపమని, కొక్కిరాయి రూపమని, కళ్లు లేవని, కోతి పిల్లని నలుగురూ హేళన చేస్తున్నా.. పట్టించుకోకుండా తామెంటో, తమ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించారు మన పారా క్రీడాకారులు. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అధికంగా 29 పతకాలు సాధించి ఔరా అనిపించారు. 56 ఏళ్ల తర్వాత తొలిసారి చరిత్ర సృష్టించారు. తమ సంకల్ప బలంతో వైకల్యాన్నే కాదు, ప్రపంచాన్నే జయించిన ధీరులు వారు.

అవని లేఖరా, మోనా అగర్వాల్, ప్రీతీ పాల్, మనీషా నర్వాల్, రుబీనా ఫ్రాన్సిస్, నిషద్ కుమార్, యోగేష్ కథునియా, నితేష్ కుమార్, తులసీమతి మురుగేశన్, మనిషా రామ్‌దాస్, సుహాస్ యతిరాజ్, రాకేష్ కుమార్, శీతల్‌దేవీ, సుమిత్ అంతిల్, నిత్యశ్రీశివన్, దీప్తి జీవాంజీ, మరియప్పన్ తంగవేలు, శరద్ కుమార్, అజిత్‌సింగ్, సుందర్ సింగ్ గుర్జార్, సచిన్ ఖిలారీ, హర్విందర్ సింగ్, ధరంబీర్, పమవ్ సూర్మా, కపిల్ పమర్, ప్రవీణ్ కుమార్, హోకాటో హోతోజ్ సీమా, సిమ్రాన్, నవదీప్ సింగ్.. వ్యక్తులు కాదు.. అసాధ్యాలను సుసాధ్యం చేసిన శక్తులు.

రెండు చేతులూ లేని కాశ్మీర్‌కి చెందిన శీతల్ దేవి, ఈ ఒలింపిక్స్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది. పుట్టుకతోనే వైకల్యం బారిన పడిన శీతల్‌ది సాధారణ కుటుంబం. కృత్రిమ చేతులు పెట్టించుకునే ఆర్థిక స్తోమత లేని ఆ తల్లిదండ్రులు శీతల్‌ని చూసి కన్నీరుమున్నీరయ్యేవారు. ఇదంతా శీతల్‌కి ఊహ తెలియకముందు. అయితే శీతల్ ఎదుగుతున్నకొద్దీ తన లోపాన్ని బలహీనతగా భావించలేదు. చేతుల్లేకపోతేనేం, కాళ్ళున్నాయిగా అన్నట్లు ఆమె జీవించింది. స్కూలుకు వెళ్లింది. పాఠాలు వల్లెవేసింది. చెట్లు ఎక్కింది. గంతులు వేసింది. ఓసారి స్కూలు ప్రోగ్రామ్‌లో శీతల్ ప్రతిభని చూసిన ఆర్మీ కోచ్‌లు ఆమె ఆత్మవిశ్వాసానికి ఫిదా అయిపోయారు. శీతల్ ప్రతిభని ఎలాగైనా ప్రపంచానికి చూపించాలనుకున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఆర్చరీలో శీతల్‌కి శిక్షణ ఇచ్చారు. ఆమె ఎంతటి శక్తిమంతురాలంటే, శిక్షణ తీసుకున్న 11 నెలల్లోనే పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని రజతం గెలిచింది. రెండు చేతుల్లేకుండా ఈ పోటీల్లో పాల్గొని పతకం తెచ్చిన మొదటి అమ్మాయి శీతల్. అప్పటి నుండి శీతల్ వెనక్కి తిరిగి చూడలేదు. ఈ పోటీల్లో రాకేష్ కుమార్ భాగస్వామ్యంతో కాంస్యం గెలుచుకుంది.

మన తెలుగమ్మాయి దీప్తీ జీవాంజి ఈ పోటీల్లో తన పరుగుతో కాంస్యం సొంతం చేసుకుంది. దీప్తిది తెలంగాణ, వరంగల్ జిల్లా కల్లెడ గ్రామం. మానసిక వైకల్యంతో ఎన్నో అవమానాలు పడ్డ ఆమెకి వెక్కిరింతలతోనే రోజు తెల్లారేది. 'గ్రామంలో ప్రతి ఒక్కరూ దీప్తిని కోతి ముఖంది అని పిలిచేవారు. పిచ్చిదని అవమానించేవారు. అనాథాశ్రమానికి పంపమని చెప్పేవారు. ఊళ్లో వాళ్ళు అన్న మాటలకి తిరిగి సమాధానం చెప్పలేక ఇంటికి వచ్చి ఏడ్చేది. మాటలు కూడా స్పష్టంగా రావు. అట్లాంటి నా దీప్తి ఈ రోజు ఈ ఘనత సాధించింది' అని దీప్తి తల్లి కూతురు విజయాన్ని చెబుతూ కళ్లనీళ్ల పర్యంతమైంది.

తమిళనాడుకు చెందిన తులసిమతి మురుగేశన్‌కి ఎడమచెయ్యి లోపం ఉంది. అయితే తనకు ఉన్న లోపం గురించి గుర్తించని పసివయసులోనే అక్కతో కలసి బ్యాడ్మింటన్ ఆడేది. చెయ్యి సహకరించకపోయినా, అక్కలా గోల్ కొట్టాలని తెగ తాపత్రయపడేది. కూతురు ఉత్సాహాన్ని గుర్తించిన ఆమె తండ్రి కూడా తనని ఆ దిశగా ప్రోత్సహించాడు. 'నువ్వు ఆడలేవు. నీకు చెయ్యి లేదు' అని ఎప్పుడూ నిరుత్సాహపర్చలేదు. కూతురుపై ఆ తండ్రి పెట్టుకున్న నమ్మకం ఇప్పుడు ఆ ఇంటికి పతకాల వరదను తెచ్చిపెడుతున్నాయి. 2022 చైనాలో జరిగిన పారా ఏషియన్ క్రీడల్లో 3 పతకాలు, 2023 కెనడా పారా బ్యాడ్మింటన్, ఫజ్జా దుబాయ్ పారాబ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించింది. ప్రస్తుత పారిస్ పోటిలో రజతం ఆమె సొంతమైంది. 'తానెప్పుడూ వైకల్యాన్ని బలహీనతగా చూడలేద'ని చెప్పే తులసిమతి ప్రస్తుతం వెటర్నరీ సైన్స్ చదువుతోంది.

మహారాష్ట్ర సాంగ్లి జిల్లా కర్గానిలో రైతు కుటుంబం నుండి వచ్చాడు సచిన్. సచిన్‌కి పుట్టుకతో వైకల్యం లేదు. ఆరేళ్లప్పుడు తల్లి మరణించింది. తొమ్మిదేళ్లప్పుడు సైకిల్‌పై నుండి కిందపడి ఎడమచెయ్యి దెబ్బతింది. ఎన్ని ఆస్ప్రత్తులు తిరిగినా చెయ్యి బాగవ్వలేదు. కొడుకుని ఉన్నతస్థితిలో చూడాలనుకున్న సచిన్ వాళ్ల నాన్న, అతడిని సివిల్స్ వైపు ప్రోత్సహించాడు. తండ్రి ఇష్టం మేరకు చదువుతున్నా సచిన్‌కి ఆటలంటే మక్కువ. ఆ ప్రీతితోనే డిస్కస్ త్రో, జావెలిన్ త్రోలో శిక్షణ తీసుకున్నాడు. 2017లో పారా జాతీయ ఛాంపియన్‌షిప్ జావెలిన్ త్రోలో పసిడి పతకం కూడా సొంతం చేసుకున్నాడు. అయితే భుజం తీవ్రంగా గాయమై ఆ ఆట నుండి దూరంగా జరిగి, షాట్‌పుట్ సాధన చేశాడు. ఆ విభాగం నుండే ప్రస్తుతం పోటీల్లో పాల్గొంటున్నాడు. ఈ పోటీల్లో రజతం సాధించాడు.

లఖ్‌నవూకి చెందిన అజిత్ సింగ్ యాదవ్‌ది ఓ విషాదగాథ. అతనేమీ వైకల్యంతో పుట్టలేదు. గ్వాలియర్ లక్ష్మీబాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రీసెర్చ్ అసిస్టెంట్‌గా పనిచేశాడు. ఆ సమయంలోనే ఓ వివాహానికి హాజరై తిరిగివస్తూ రైలు ప్రమాదానికి గురయ్యాడు. కదులుతున్న రైలు ఎక్కబోయి పడబోతున్న తన శిష్యుడిని కాపాడబోయి తాను ప్రమాదానికి గురయ్యాడు. చెయ్యిని కోల్పోయాడు. అయినా ఏమాత్రం నిరుత్సాహపడకుండా తన క్రీడాస్ఫూర్తిని కొనసాగించాడు. జావెలిన్ త్రో సాధన చేసి ప్రస్తుత పోటీలో రజతం సొంతం చేసుకున్నాడు.

9 ఏళ్ల వయసులో కరెంట్ షాక్ కొట్టి ఆరు నెలలు కోమాలోకి వెళ్లిపోయాడు కపిల్ పర్మార్. అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తిరిగిన కపిల్ మెలకువ వచ్చి చూసేసరికి అంతా చీకటిగా కనిపించింది. కంటి నరాలు దెబ్బతిని స్వల్ప దృష్టి మాత్రమే ఉంది. ఆ దృష్టి లోపం కపిల్‌ని ఇంటికే పరిమితం చేయలేదు. స్వతహాగా క్రీడలపై ఉన్న ఆసక్తితో కపిల్ జూడో సాధన వైపు అడుగులు వేశాడు. 2018లో జాతీయ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. అప్పటి నుండి వెనుదిరిగి చూడలేదు. అయితే ఈ ప్రయాణంలో అతను ఎన్నో కష్టాలు పడ్డాడు. టాక్సీ డ్రైవరుగా తండ్రి సంపాదనతో ఇల్లు గడిచే పరిస్థితుల్లో శిక్షణ ఖర్చుల కోసం అన్నతో కలిసి కపిల్ టీస్టాల్ నడిపాడు. ఈ పోటీల్లో కాంస్యం గెలిచి ఆ కుటుంబానికి అమితానందాన్ని తెచ్చాడు.

ఉత్తరప్రదేశ్ గోవింద్‌గఢ్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కి ఒక కాలు పొట్టి. పొట్టి కాలు అన్న హేళనల మధ్యే అతని బాల్యం గడిచింది. కాలు సక్రమంగా లేకపోయినా ఎత్తుకు ఎగరాలన్న అతని కల నేడు పారా ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచేలా చేసింది.

హర్యానాకి చెందిన నవ్‌దీప్ 4 అడుగుల 4 అంగుళాల ఎత్తు ఉంటాడు. పొట్టి వాడని ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు. చదువులో రాణిస్తున్నా, ఈ అవమానాలు దూరం కావాలంటే ఆటలొక్కటే మార్గమని నవ్‌దీప్ తండ్రి గ్రహించాడు. కొడుకుని ఆ దిశగా మళ్లించాడు. తండ్రి మద్దతుతో నీరజ్ చోప్రా స్ఫూర్తితో నవ్‌దీప్, జావెలిన్ త్రోలో శిక్షణ తీసుకున్నాడు. తొలి ప్రయత్నంలోనే స్వర్ణం గెలిచిన నవ్‌దీప్ ఇప్పటికి ఐదు సార్లు పారా క్రీడల్లో జాతీయ ఛాంపియన్‌గా నిలిచాడు. ఈసారి పోటీల్లో స్వర్ణం సాధించాడు.

'సాధారణ అథ్లెట్ల మాదిరే మాకూ గౌరవం దక్కాలి. ఈ ప్రపంచంలో మేమూ బతుకుతున్నాం అని అందరూ గుర్తించాలి. ఎవరూ మమ్మల్ని హేళన చేయకూడదు. దేశం గర్వించేలా చేసే సత్తా మాకు ఉంది. ఎన్ని అవమానాలు ఎదురైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా నిలబడే మానసిక స్థైర్యం మాది' అంటున్న ఈ పారా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తికి నిజమైన వారసులు.

ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఎండగట్టండి

- గాజాలో దాడులను ఆపండి
- దేశాలకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చీఫ్ విజ్ఞప్తి

జెనీవా : దాదాపు ఏడాది కాలంగా గాజాలో సాగుతున్న దాడులకు అంతం పలకడమే ప్రస్తుతం ప్రాధాన్యత గల అంశమని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చీఫ్ సోమవారం వ్యాఖ్యానించారు. ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాల్లో అంతర్జాతీయ చట్టాలను దారుణంగా ఉల్లంఘించి ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై సత్వరమే అన్ని దేశాలు స్పందించాలని ఆయన ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు గాజాలో దాదాపు 41వేల మంది పాలస్తీనియన్లు మరణించారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో కూడా గత మూడు వారాల నుండి ఉధృతంగా దాడులు కొనసాగుతున్నాయి. ఈ మారణహోమానికి స్వస్తి చెప్పి, పూర్తి స్థాయి ప్రాంతీయ ఘర్షణగా ఇది పెచ్చరిల్లకుండా నివారించడమే ప్రస్తుతం మన ముందున్న ప్రాధాన్యత అని మానవహక్కుల హై కమిషనర్ వోల్కర్ టర్క్ స్పష్టం చేశారు. జెనీవాలో ఐదు వారాల పాటు సాగే మానవ హక్కుల మండలి సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆయన



ప్రసంగించారు. భద్రతా మండలి నిర్ణయాలు, తీర్మానాలతో సహా అంతర్జాతీయ చట్టాలు, అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించడాన్ని దేశాలు ఎంత మాత్రమూ ఆమోదించ రాదని అన్నారు. బ్రిటన్, జర్మనీ, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో శరణార్థులను, మైనారిటీలను బలి పశువులుగా చేయడం ద్వారా రాజకీయనేతలు హింసను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. గాజాలో 22లక్షల మంది పాలస్తీనియన్లు అత్యవసర సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) పేర్కొంది. గాజాలో ఇజ్రాయిల్ మారణకాండను ప్రారంభించి 11మాసాలు పూర్తయింది. దీంతో అక్కడి ప్రజల పరిస్థితులు దుర్భరంగా మారాయి.

గాజాలో స్కూళ్లకు దూరంగా ఆరున్నర లక్షలమంది విద్యార్థులు

సోమవారం నుండి గాజాలో అధికారికంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఇజ్రాయిల్ దాడులు, కాల్పుల విరమణ ఒప్పందం కనుచూపు మేరలో లేకపోవడంతో 6,30,000మందికి పైగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు లేవు.

దీంతో గాజాలో ఇజ్రాయిల్ దాడులతో విద్యార్థులకు రెండో విద్యా సంవత్సరం కూడా అంతరాయం కలిగింది. దాదాపుగా 90శాతానికి పైగా స్కూళ్లన్నీ మూతబడడమో, విధ్వంసం కావడమో జరిగింది. మిగిలిన స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా మార్చారు.

పిల్లలను ఇలా పాఠశాలలకు దూరంగా వుంచడం వల్ల ఒక తరాన్ని మొత్తంగా కోల్పోయే ప్రమాదం పొంచి వుందని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జూలియట్ టూమా వ్యాఖ్యానించారు. నేర్చుకున్నది మర్చిపోయే ప్రమాదముందని, పైగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, సాయుధ గ్రూపుల్లోకి రిక్రూట్‌మెంట్‌లు వంటి సమస్యల్లోకి కూరుకుపోతారని, హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందానికి తాము కొత్తగా షరతులు విధించామంటూ అమెరికా మీడియాలో వస్తున్న వార్తలను హమాస్ అధికారులు తిరస్కరించారు. ఇజ్రాయిల్ పైకి రాకెట్లు ప్రయోగించారని, అందువల్ల ఉత్తర గాజా నుండి ప్రజలు తక్షణమే ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

విజయవాడ పైపులరోడ్డు సెంటరులో భోజనం కోసం బారులుతీరిన బాధితులు

సిపిఎం ఆధ్వర్యాన మరో నాలుగు ఆహార కేంద్రాలు

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితుల సహాయార్థం సిపిఎం ఆధ్వర్యాన సోమవారం విజయవాడలో మరో నాలుగు ఆహార పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు. సెంట్రల్ నియోజక వర్గంలోని న్యూ రాజరాజేశ్వరిపేట, పాయకాపురం, కృష్ణా హోటల్ సెంటర్, పశ్చిమ నియోజక వర్గంలోని ఊర్మిళ సుబ్బారావు నగర్‌లో ఇవి ప్రారంభమయ్యాయి. ఉదయం సయయంలో సుమారు 7,500 మందికి అల్పాహారం, మధ్యాహ్నం సుమారు 10 వేల మందికి, సాయంత్రం 7,500 మందికి భోజనం పంపిణీ చేశారు. వరద బాధితులతో పాటు పోలీసు, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సిపిఎం కేంద్రాల్లోనే భోజనం చేశారు.ఐదు రోజుల నుండి మొగల్రాజపురం కొండచరియలు విరిగి పడిన ప్రాంతాల్లో బాధితులకు భోజన పంపిణీ, సహాయ శిబిరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, పలువురు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

బుడమేరు ఆక్రమణలపై పిల్

ప్రజాశక్తి-అమరావతి

ఆక్రమణల వల్ల బుడమేరుకు గండ్లు పడి విజయవాడను వరద ముంచెత్తిందంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఆక్రమణలను తొలగించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని, గతంలోనే ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం అమలు చేసేలా చేయాలని, బుడమేరు వెడల్పును పెంచేందుకు తక్షణమే చర్యలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి పిల్ వేశారు. రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి, ఎన్‌టిఆర్ కృష్ణా, ఏలూరు జిల్లా కలెక్టర్లను ఇందులో ప్రతివాదులుగా చేర్చారు.

అధికారులపై హైకోర్టు ఆగ్రహం

చట్ట ప్రకారం భూ సేకరణ చేయకుండానే రోడ్డు విస్తరణకు భూమి తీసుకున్న అధికారులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందుకు బాధ్యులైన రెవెన్యూ, మున్సిపల్‌శాఖల ముఖ్య కార్యదర్శులకు, మున్సిపల్‌శాఖ డైరెక్టరు, అనంతపురం మున్సిపల్ కమిషనర్లు రూ.50 వేలను ఖర్చులు కింద పిటిషనర్‌కు చెల్లించాలంది. నాలుగు వారాల్లోగా ఆ నగదును చెల్లించాలని జస్టిస్ నైనాల జయసూర్య తీర్పు చెప్పారు. అనంతపురంలో నిజాముద్దీన్‌కు చెందిన 0.02 సెంట్ల భూమిని 1996లో రోడ్డు విస్తరణ కోసం అధికారులు తీసుకున్నారు. ఆయనకు ప్రత్యామ్నా య భూమి ఇవ్వాలని 2001లో జిఓ వెలువడింది. అప్పటి నుంచి ఇవ్వలేదు. దీనిపై నిజాముద్దీన్ న్యాయ పోరాటం చేయడంతో హైకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది.

29 పతకాలతో 18వ స్థానంలో భారత్

- ముగిసిన పారా ఒలింపిక్స్
- 220పతకాలతో టాప్‌లో చైనా

పారిస్: ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆగస్టు 28న ప్రారంభమైన 17వ పారా ఒలింపిక్ పోటీలు సెప్టెంబర్ 8 రాత్రి స్టేడ్-డి జాతీయ స్టేడియంలో జరిగిన ముగింపు ఉత్సవాలతో ముగిసాయి. ఈ వేడుకల్లో త్రివర్ణ పతకాన్ని ప్రీతిపాల్-హర్విందర్ సింగ్ చేబూని భారత బృందం ముందు నడిచారు. ముగింపు వేడుకల్లో ఆతిథ్య ఫ్రాన్స్ జాజ్ సంగీతం, సాంప్రదాయ నృత్యాలు, ప్రముఖుల ప్రసంగాలతో పాటు అద్భుత ప్రదర్శనలు, అబ్బుర పరిచే లేజర్ షో ఆకట్టుకున్నాయి. ఆర్చరీలో భారత్‌కు స్వర్ణ పతకం అందించిన హర్విందర్ సింగ్, స్ప్రింట్‌లో రెండు పతకాలు సాధించిన ప్రీతిపాల్ భారత పతకాన్ని తమ భుజాలపై మోసారు. 2024 పారా ఒలింపిక్స్‌లో మొత్తం 170 దేశాలనుంచి 4,463మంది అథ్లెట్లు ప్రాతినిధ్యం వహించగా.. 22 క్రీడాంశాలకు సంబంధించి మొత్తం 549ఈవెంట్స్ జరిగాయి. ఎప్పటిలాగే ఈ పారా ఒలింపిక్స్‌లోనూ చైనా తన ఏకచక్రాధిపత్యాన్ని ప్రదర్శించింది. భారత్ కూడా అంచనాలకు మించి రికార్డు పతకాలతో సత్తా చాటింది. 2024 పారా ఒలింపిక్స్‌లో చైనా 94స్వర్ణ, 76రజత, 50 కాంస్యాలతో సహా 220పతకాలతో అగ్రస్థానంలో నిలువగా.. బ్రిటన్ 49స్వర్ణ, 44రజత, 31 కాంస్యాలతో సహా 124, అమెరికా 36స్వర్ణ, 42రజత, 27కాంస్యాలతో కేవలం 105పతకాలతో 2, 3 స్థానాల్లో నిలిచాయి. ఈ ఒలింపిక్స్‌లో 170దేశాల అథ్లెట్లు పతకాలు కోసం పోటీపడగా కేవలం 85దేశాలకు మాత్రమే పతకాలు దక్కాయి. లిథూనియా, లక్సెంబర్గ్, మోంటెనెగ్రో, మారిషస్, నేపాల్, పాకిస్తాన్, వియత్నాం ఒక్కో కాంస్య పతకాలు దక్కాయి. ఇవన్నీ 79వ స్థానంలోనే నిలిచాయి. 17వ పారా ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు అంచనాలకు మించి రాణించారు. టోక్యో ఒలింపిక్స్‌లో సాధించిన అత్యధిక పతకాల రికార్డు(19)ను పారిస్ ఒలింపిక్స్‌లో అధిగమించారు. 2024 పారా ఒలింపిక్స్‌లో భారత్ 7స్వర్ణ, 9రజత, 13కాంస్యాలతో సహా ఏకంగా 29 పతకాలు సాధించి రికార్డు నెలకొల్పింది. ఈ క్రమంలో ఏకంగా టాప్-20లో చోటు దక్కించుకుంది. 2021 టోక్యో పారా ఒలింపిక్స్ పతకాల పట్టికలో 24 స్థానంలో నిలిచిన భారత్.. ఈసారి ఏకంగా 18వ స్థానానికి ఎగబాకింది. 2024 పారా ఒలింపిక్స్ ముగియడంతో 2028 పారా ఒలింపిక్స్ ఆతిథ్య దేశమైన లాస్‌ఏంజెల్స్ నిర్వాహకులకు అంతర్జాతీయ పారా ఒలింపిక్స్ కమిటీ నిర్వాహకులు కవాతును అందజేశారు.

పారా ఒలింపిక్స్ ముగింపు వేడుకల లేజర్ షో

పతకాల పట్టిక(టాప్-20)

దేశం	స్వ	ర	కా	మొ
1. చైనా	94	76	50	220
2. బ్రిటన్	49	44	31	124
3. అమెరికా	36	42	27	105
4. నెదర్లాండ్స్	27	17	12	56
5. బ్రెజిల్	25	26	38	89
6. ఉక్రెయిన్	22	28	32	82
6. ఫ్రాన్స్	19	28	28	75
8. ఆస్ట్రేలియా	18	17	28	63
9. ఇటలీ	24	15	32	71
10. జపాన్	14	10	17	41
11. జర్మనీ	10	14	25	49
12. కెనడా	10	9	10	29
13. ఉజ్బెకిస్తాన్	10	9	7	26
14. ఇరాన్	8	10	7	25
15. స్విట్జర్లాండ్	8	8	5	21
16. పోలండ్	8	6	9	23
17. స్పెయిన్	7	11	22	40
18. ఇండియా	7	9	13	29
19. కొలంబియా	7	7	14	28
20. బెల్జియం	7	4	3	14

నోట్: స్వ:స్వర్ణం, ర:రజతం; కా:కాంస్యం; మొ:మొత్తం

యుఎస్ ఓపెన్ విజేత సిన్నర్

ఫైనల్లో ఫ్రిట్జ్‌పై వరుససెట్లలో గెలుపు

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జన్నిక్ సిన్నర్ చేజిక్కించుకున్నాడు. సోమవారం జరిగిన ఫైనల్లో సిన్నర్ 6-3, 6-4, 7-5తో వరుససెట్లలో 12వ సీడ్, అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తుచేశాడు. ఆర్థర్ ఆషే స్టేడియంలో జరిగిన ఫైనల్లో ప్రత్యర్థి ఫ్రిట్జ్‌ను సిన్నర్ సునాయాసంగానే ఓడించాడు. దీంతో సిన్నర్ ఖాతాలో 2వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ జమ కావడంతో పాటు 2వేల ఎటిపి పాయింట్లు కూడా దక్కాయి. ఫైనల్ మ్యాచ్‌ను ఏకపక్షంగా, వరుససెట్లలో ముగియడంతో అభిమానులు తీవ్ర అసహనానికి గురయ్యారు. టాప్‌సీడ్ సిన్నర్‌కు స్థానిక ఆటగాడు ఫ్రిట్జ్ మూడో సెట్‌లో మాత్రమే పోరాట పటిమను చూపగలిగాడని, వింబుల్డన్, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ ఫైనల్‌లతో పోల్చి చూస్తే ఇది అత్యంత చెత్త ఫైనల్ మ్యాచ్ అని పలువురు అభిమానులు ట్విటర్(ఎక్స్)లో పోస్టులు పెట్టారు.

ఈ ఏడాది జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను చేజిక్కించుకొని ఇటలీకి చెందిన సిన్నర్ తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా యుఎస్ ఓపెన్‌లో టాప్‌సీడ్‌గా బరిలోకి దిగిన సిన్నర్ అదే ఊపులో టైటిల్‌ను చేజిక్కించుకోవడం విశేషం. టైటిల్ ఫేవరెట్ ఆటగాళ్లు జకోవిచ్, అల్కరాజ్ సెమీస్‌కు ముందే నిష్క్రమించడంతో సిన్నర్ టైటిల్ చేజిక్కించుకోవడం సునాయాసమైంది. టైటిల్ విజేతగా నిలిచిన సిన్నర్ ఎటిపి ర్యాంకింగ్స్‌లోనూ తన టాప్ ర్యాంక్‌ను మరింత పటిష్టం చేసుకున్నాడు. తాజాగా యుఎస్ ఓపెన్ టైటిల్‌ను చేజిక్కించుకొని సిన్నర్ 11,180 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. 2వ ర్యాంక్‌లో ఉన్న జ్వెరేవ్(జర్మనీ) ఖాతాలో 7,075 పాయింట్లు మాత్రమే ఉన్నాయి. ఆ తర్వాత కార్లోస్ అల్కరాజ్ (6690పాయింట్లు), జకోవిచ్ (5560), మెద్వదేవ్ (5475) టాప్-5లో కొనసాగు తున్నారు. విజేతగా నిలిచిన సిన్నర్‌కు భారత కరెన్సీలో రూ.30 కోట్లు లభించగా.. ఫ్రిట్జ్‌కు రూ.15కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68